
సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 13 మార్చి 2024
పేజీలు 12



10కి 10 సాధించండిలా...



General English

ECONOMICS

DSC బయాలజీ

TSPSC Group Exams

# గత సంఘటనలు మరిచిపోదాం..!

## గ్రూప్స్‌కి ప్రిపేర్ అవుదాం..!



తెలంగాణా జాగ్రఫీ



రైల్వేలో 9144 ఉద్యోగాలు



ఎకానమి

TSPSC Group Exams

# గత సంఘటనలు మరిచిపోదాం..! గ్రూప్స్‌కి ప్రిపేర్ అవుదాం..!

**శరీరానికి గాయాలయితే మందుపూయాలి. మనసుకి గాయం అయితే మరచిపోవాలి. ఈ రెండింటిలో ఏ ఒక్కటినీ మనం చేయలేదనుకోండి, చివరకు మనం మిగలం. యస్, నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన జరిగిన తెలంగాణా ఉద్యమం 2014లో రాష్ట్రాన్ని తెచ్చిపెట్టింది. అనంతరం 2016లో ఒక గ్రూప్-2 జరిగింది. గ్రూప్-1 రిక్రూట్‌మెంట్ జరగనే లేదు. రకరకాల కారణాల వల్ల నియామకాలు అనే ట్యాగ్‌లైన్‌కు న్యాయం జరగలేదు. బహుశా ప్రభుత్వం మారడానికి నియామకాల లేమి కూడా ఒక బలమయిన కారణం.**

గతం గడిచిపోయింది. నియామకాల కొరకు కొట్లాడాల్సి వచ్చింది. సత్తువ క్షీణించింది. వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లింది.కానీ ప్రభుత్వం మారడంతో మళ్ళీ ఉద్యోగార్ధుల్లో ఆశలు చిగురించినాయి. ఇప్పు డిప్పుడే మెల్లగా ఉద్యోగార్ధులు శక్తిని సమకూర్చు కుంటున్నారు. దీనికనుగుణంగానే తెలంగాణలో ఏర్ప డిన కొత్త ప్రభుత్వం గ్రూప్-1, 2 మరియు గ్రూప్-3 పరిక్షల తేదీలను రీషెడ్యూల్ చేసింది.

**తాజా షెడ్యూల్ వివరాలు...**

గ్రూప్-1లో 60 పోస్టులకిపైబడి నూతన పోస్టుల ను కలిపింది. గ్రూప్-2లో 783 ఉద్యోగాలకి భర్తీకి గాను 2024 ఆగష్టు 7 మరియు 8వ తేదీలలోనూ గ్రూప్-1 సర్వీసుల కొచ్చి అక్టోబరు 21 నుండి, ఇక గ్రూప్-3లో 1388 ఉద్యోగాల భర్తీకిగాను 2024 నవంబరు 17 మరియు 18తేదీలలో పరీక్షలు నిర్వ హిస్తారని తాజా షెడ్యూల్ ప్రకటించబడింది. ఇదంతా మీకు తెలిసిందే. నిస్సత్తువుగా ఉన్న యువతలో జోష్ నింపి ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వం చూపుతున్న ఉత్సాహం ఇది.

**మరి మనం ఏం చేయాలి...**

ఇపుడు మీరు ఏం చేయాలంటే ముందుగా పరీక్షలను, వ్యవస్థను నమ్మాలి. గతంలో జరిగిన దానికి పాఠం నేర్వాల్సింది ప్రభుత్వం. కనుకనే షెడ్యూలు ఇచ్చారు. మరి మనం ఇంకా నమ్మకం లేకుండగ ఉందామా? ఆ చూద్దాంలే! ఎన్నిసార్లు చదువుతాం. పక్కాగా పరీక్షలు జరుగుతాయోలేదో అన్న అనుమా నాలను ఇక వదిలేద్దాం! పక్కన పెట్టేసిన పుస్తకాల బూజు దులుపుదాం. ఓపిక తెచ్చుకొని చదవడం ప్రారంభిద్దాం. మన టార్గెట్ 2024 ఆగష్టు నెల. బజాయించి గ్రూప్-2 రాద్దాం.


**మళ్ళీ మొదలెట్టండి.....**

గతంలో బాగా చదివి ఉంటారు. సెలవులు పెట్టి మరీ చదివి ఉంటారు. సమయం, డబ్బు రెండూ ఖర్చు పెట్టి ఉంటారు. జరిగిన అనేక కారణాల వల్ల స్టడీ వదిలేసి ఉండొచ్చు. కానీ మళ్ళీ గతంలో చదివిన దానిని రివీల్ చేసుకోండి, రివిజన్ చేయండి. స్టడీ ఎలా ఉంటుందంటే ఒక పదిరోజులు చదవకపోతే మర్చి పోతాం. మళ్ళీ ఎత్తుకోవాలి. మళ్ళీ మరో పది రోజులు. ఒక్క కరెంట్ అఫైర్స్ మరియు ఎకానమీలో బడ్జెట్‌లు తప్ప మిగిలినవన్నీ గతంలో మీరు చదివినవే. కనుక ప్రిపరేషన్ సునాయాసమవుతుంది. కావలసింది మళ్ళీ సమయాన్ని సమీకరించుకోవటమే.

**గ్రూప్స్‌కి ఇంచుమించు సిలబస్ ఒకటే**

గ్రూప్‌వన్ గాని, గ్రూప్-2 గాని, గ్రూప్-3 గానీ ఇవన్నింటికి ఇంచుమించు సిలబస్ ఒకటే ఉన్నది. (గ్రూప్-1 మెయిన్స్ మినహాయించి).

**తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-1, 2, గ్రూప్-3 పరీక్షల తేదీలను రీషెడ్యూల్ చేసింది. అభ్యర్దులు పక్కాగా పరీక్షలు జరుగుతాయోలేదో అన్న అనుమానాలను ఇక వదిలేసి, పక్కన పెట్టేసిన పుస్తకాల బూజు దులపాలి. గ్రూప్ వన్ గాని, గ్రూప్-2 గాని, గ్రూప్-3 గానీ వీటన్నింటికి ఇంచుమించు సిలబస్ ఒకటే ఉన్నది. దానికి తోడు షెడ్యూల్‌లో కూడా ఆగష్టు, అక్టోబరు, నవంబరు, ఇలా పరీక్షకు, పరీక్షకు మధ్య గ్యాప్ ఇచ్చారు. దీంతో అన్ని పరీక్షలు చదువుకోవటానికి తగిన సమయం ఉన్నది. మారుతున్న ప్రశ్నాపత్రాల ట్రెండ్ కనుగుణంగా ప్రణాళికాబద్దంగా ప్రిపేరైతే విజయం మీదే...**



**తగిన సమయం ఉంది**

దానికి తోడు షెడ్యూల్‌లో కూడా ఆగష్టు, అక్టోబరు, నవంబరు, ఇలా షెడ్యూల్, షెడ్యూల్‌కి గ్యాప్ ఇచ్చారు. మధ్యమధ్యల చదువుకోవటానికి సమయం ఉన్నది. ఒకసారి షెడ్యూల్‌ని పరిశీలించండి. ఇప్పుడే పఠాన్ చెరువులో ఉంటున్న మనస్టూడెంట్ శివతో మాట్లా డాను. ప్రిపరేషన్ ఎలా ఉంది నాన్నా? అని అడిగాను. పరవాలేదు సార్! ఎలక్షన్‌కి ఒక నెల ముందు సరిగ్గా చదవలే. బట్ ఇప్పుడు బండి మళ్ళీ పట్టాలెక్కించాను సార్ అన్నారు. చాలా సంతోషం వేసింది. తను, తన భార్య ఇద్దరూ ప్రిపేరవుతున్నారు. గత నాలుగేళ్ళ నుండి, ఒక మాటగా చెప్పాలంటే 2016 నుండి గ్రూప్-2కి ప్రిపేరవుతున్నారు. శివ నాతో మాట్లాడు తున్నపుడు అతనిలో అచంచలమయిన ఆత్మవిశ్వాసం కనిపించింది. ఈసారి పరీక్ష వాయిదా పడదు. జరిగిపోతుంది. కనుక ప్రిపేరవ్వడం మానను అని శివ అన్నారు. శివకు జయం కలగాలని ఆశిద్దాం.

**నెగిటివ్ మార్కులు లేవు**

టి.ఎస్.పి.యస్.సి. పరీక్షల్లోని ఒక అడ్వాంటేజ్ ఏంటంటే నెగిటివ్ మార్కులు లేవు. ఇది ఖచ్చితంగా ప్లస్ పాయింట్. ఎ.పి.లో మొన్న గ్రూప్-2 ప్రిలిమ్స్ రాసి నెగిటివ్ మార్కువల్ల ఉద్యోగార్ధులు ఆగమాగం అయ్యారు. పాపం కష్టపడి చదివి నిజాయితీగా సరైన జవాబులు గుర్తించిన వాటిని కూడా మైనస్ మార్కు మింగేసింది. కనుక ఇలాంటి నెగిటివ్ మార్కుల విధానం టి.ఎస్.పి.ఎస్.సి. పరీక్షల్లో లేకపోవడం ఒకరకంగా అదృష్టం. కనుక ప్రిపరేషన్ ప్రారంభిం చండి. అది గ్రూప్-1కైనా, గ్రూప్-2నైనా, గ్రూప్-3 కైనా, సమయం లేదు. ప్రిపరేషన్‌ని రివిజన్ చేయండి.

గ్రూప్-2 పరీక్షకు నాలుగున్నర నెలలు సమయం ఉంది. గ్రూప్-1కి ఇంచుమించుగా ఆరునెలల సమయం పైబడి ఉంది. గ్రూప్-3కి ఏడు నెలల సమయం ఉంది. ఇంతకన్నా ఇంకేం కావాలి? కష్టపడి చదవండి. ఈ పెండింగ్ రిక్రూట్‌మెంట్ పూర్తయి పోతే, మళ్ళీ ఈ ప్రభుత్వం హయాంలో మరో గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్‌లు వచ్చే అవకాశం ఉన్నది. అయితే మీరు మాత్రం ఇదే నోటిఫికేషన్‌లో గట్టునపడాలి. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది.

ఇండియన్ హిస్టరీ, తెలంగాణా హిస్టరీ, పాలిటీ, సొసైటి, ఎకానమి, ఉద్యమాల చరిత్ర.. ఇవన్నీ చదివినవే కదా! ఇంతకు మునుపు మనం చెప్పుకున్నట్లు కరెంట్ అఫైర్స్, బడ్జెట్‌లు కొత్తగా చదవవలసి ఉన్నది. 25 సంవత్సరాల కాంపిటేటివ్ కోచింగ్ అనుభవంతో చెపుతున్నా.. నూతన రాష్ట్రం ఏర్పడి పదేళ్ళు అయినా ఊళ్ళన్నీ అలాగే ఉన్నాయి. అభివృద్ధి చెందలె. కనుక ఉద్యోగ సాధన అత్యవసరం. ఉద్యోగం ద్వారా సామాన్యుడి కళ్ళనీళ్ళు తుడవాల్సిన బాధ్యత మీపై ఉన్నది. అలానే ఈసారి ప్రశ్నాపత్రాలు కొత్తగా కనిపించవచ్చు. డెప్త్‌గా అడిగే అవకాశాలున్నాయి. గతంలో కూడా అడిగారు. బట్ ఈసారి కాన్సెప్ట్‌తో కూడిన ప్రశ్నలు రావచ్చు. కనుక ముందే ఎలర్ట్ అవ్వండి. ఒక జవాబుకు చుట్టుముడుతూ ఉండే అనేక అంశాలపై అవగాహన పెంచుకోవలసి ఉంది. ఒక బిట్టుకి జవాబు గుర్తించడానికి చాలానే సమయం పట్టవచ్చు. కనుక ప్రాక్టీస్ కూడా చేయండి. ఒక టాపిక్ చదవండి. ఎమ్.సి.క్యూలు చేయండి. దీనివల్ల పరీక్ష హాలులో సమయం కలిసివస్తుంది.

కనుక కాబోతున్న ఆఫీసర్లకు బెస్ట్ ఆఫ్ లక్. ఈ రానున్న నెలలలో మీ కష్టం ఫలితాన్ని ఇవ్వబోతుంది. ఈ ఆర్టికల్‌ని ఒక చిన్న కథతో ముగిస్తాను.

**చీమ కథ ఏం చెపుతుందో తెలుసా?**

ఒక చీమ తనకన్నా ఎన్నోరెట్లు బరువున్న ఆకుని తన వీపుపై మోసుకొని ఒక గోడపై వెళుతూ ఉంది. ఇలా వెళ్ళే క్రమంలో దానికి దారిలో గోడపై ఒక పెద్ద పగులు అడ్డంగా వచ్చింది. అక్కడ నిలబడిన చీమ కొద్దిసేపు ఆలోచించి తన వీపుపై ఉన్న ఆకుని ఆ పగులుపై వేసి ఆ ఆకుద్వారానే అవతలిపక్కకు చేరి మళ్ళీ ఆకుని భుజం పై వేసుకొని తన నివాసమయిన ఒక రంధ్రానికి బయలుదేరింది.

మనకి, చీమ ఏం చెపుతుందో తెలుసా? పగులు అనే ఆటంకం వచ్చినా దానిని అధిగమించే పట్టుదల, తెలివి మనలో ఉండాలి.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## TSPSC గ్రూప్-1, 2, 3 పరీక్షల షెడ్యూల్ వివరాలు...

| Name of the Recruitment | Notification No. & Date | No. of vacancies | No. of Papers | Date(s) of Examination |
|---|---|---|---|---|
| Group-II Services | No. 28/2022 Dtd:29/12/2022 | 783 | 4 | 7th and 8th August, 2024 (Wednesday & Thursday) |
| Group-I Services (Mains) | No. 02/2024 Dtd:19/02/2024 | 563 | 7 | 21st October, 2024 (Monday) onwards |
| Group-III Services | No. 29/2022 Dtd:30/12/2022 | 1388 | 3 | 17th and 18th November, 2024 (Sunday & Monday) |

## ఏటా జాబ్ క్యాలెండర్

తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధితో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపుతారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు.. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.. నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు తదితర అంశాలలో అడ్డంకులు తొలగిపోయే అవకాశం ఉంది . జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు పరీక్ష తేదీలతో కూడిన పూర్తి షెడ్యూలుతో వెలువడే అవకాశం ఉంది.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు విడుదల

ఆంధ్రప్రదేశ్ గ్రూప్-1 ప్రాథమిక (ప్రిలిమ్స్) పరీక్ష హాల్‌టికెట్లు మార్చి 10 న ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మార్చి 17వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ రాత పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లా కేంద్రాలలో మొత్తం 301 పరీక్ష కేంద్రాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్-1 పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1,48,881 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఓటీపీఆర్ ఐడీ, పాస్‌వర్డ్ వివరాలు నమోదు చేసి, హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**రెండు పేపర్లు**

గ్రూప్-1 ప్రాథమిక (ప్రిలిమ్స్) పరీక్షలో రెండు పేపర్లను మార్చి 17వ తేదీన నిర్వహించనున్నారు. పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుంది. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుంది. ప్రిలిమ్స్ రెండు పేపర్లలో ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. నెగిటివ్ మార్కులున్నాయి. తప్పు సమాధానాలకు 1/3 మార్కులు కోత విధిస్తారు. కాబట్టి తెలియని దానికి ఆన్సర్‌లు గుర్తించే సాహసం చేయవద్దు.

# ECONOMICS FOR EVERY ONE

## Academic and Competitive Exams APSET, RCET, NET Exams Specical

**Absolute advantage**
- A concept that helps to explain international trade. If country A is better at making toasters than country B, and B is better at making kettles than A, it makes sense for each country to focus on the area where they have this advantage, and then trade toasters for kettles. But see, more importantly, comparative advantage.

**Active management**
- A branch of investment management that attempts to outperform other investors by selecting a limited number of assets, and trading them regularly. See also passive management.

**Activist investing**
- Fund managers who take a stake in a company and then agitate for a change of management, or strategy, in the belief that this will increase profits, and thus the share price.

**Adverse selection**
- A risk associated with insurance, and linked to asymmetric information. People who are worried about their health will be more inclined to pay for health insurance than those who are fighting fit. One way to avoid the problem is to make insurance compulsory for all, as happens with car ownership.

**Agency costs**
- The expense involved in using a third party to carry out a task. Examples include hiring a fund manager to look after an individual's investment portfolio, or the cost to shareholders of having professional managers run a business. See also principal-agent problem.

**Aggregate demand**
- The flow of spending, across the economy, on goods and services. Demand can fall, even if people's income and wealth are unchanged, if they decide to save, rather than spend.

**Agriculture**
- The cultivation of crops and the tending of animals for the purpose of supplying food. For millennia, this was mankind's primary economic activity.

**Alpha**
- That part of an investment return that is due to the skill of the fund manager. This can be very hard to measure.


**Amortisation**
- The gradual reduction in the value of an asset (or a debt) over time. A debt (such as a mortgage) is amortised via regular repayments. Companies use amortisation to steadily reduce the value of intangible assets on their balance-sheets.

**Animal spirits**
- Term used by John Maynard Keynes to describe sentiment among businesspeople and consumers. If sentiment is depressed, economies may struggle to escape from recession. For more detail, read this article. See also Keynesian economics.

**Antitrust**
- Term used to describe laws or regulations designed to stop firms from exploiting their monopoly positions in markets at the expense of consumers or rival businesses.

**Appreciation**
- The rise in the value of an asset. In particular, currencies are often described as appreciating when they go up and depreciating when they go down.

**Arbitrage**
- The practice of exploiting price differentials in different markets; for example, buying an asset cheaply in London and selling it for a higher price in New York. Thanks to the speed of modern information flows, risk-free arbitrage opportunities are rare




**Asset**
- Something that can be used to create economic value. An asset can be tangible, such as a building or machinery or intangible, such as a patent or a brand name. Assets make up one side of a company's balance-sheet; the other is liabilities.

**Asset stripping**
- The practice of buying a company and rapidly selling off the component parts with the aim of making a profit. This often leads to great disruption in the business and a loss of jobs.

**Asset value**
- One measure used by investors to calculate the worth of a company. Normally, a company's debts are deducted to calculate a net asset value. Also known as book value.

**Asymmetric information**
- This occurs when one party to a transaction knows more than the other. Asymmetry can lead to market abuse, as when those with inside information of a coming takeover buy shares in the target company. It can also lead to inefficiencies. Since buyers of used cars know less than sellers, they will be inclined to regard all cars as potential "lemons", leading to lower prices.

**Auctions**
- These are usually associated with the sale of livestock, antiques and works of art. But in recent decades, they have been favoured by economists as a means of ensuring that sellers get the best price for a wider range of assets. For example, governments have used auctions to sell off parts of the electromagnetic spectrum to mobile telecoms companies.

**Austerity**
- A term used to describe efforts to reduce the share of public spending in GDP, particularly in the 2010s. When the economy is already weak, Keynesian economists view austerity programmes as a mistake, because they reduce demand. But free-market economists worry that, without austerity, the government's role in the economy inexorably expands over time.

**Autarky**
- Self-sufficiency. Authoritarian regimes sometimes pursue a policy of autarky in order to reduce their dependence on other countries. Economists generally regard this approach as inefficient since trade in goods and services allows a country to specialise in those activities which it is best at producing, exploiting comparative advantage.

**Authoritarian capitalism**
- Usually applied especially to China and Russia, this describes economies in which big business co-exists with an authoritarian government. Businesses are allowed to make money but if they dare to criticise the government, or appear too independent, they may face criminal or financial sanctions.

**Backwardation**
- A term used in the commodity market for when the price for delivering a product today (the spot price) is higher than for delivery in future. Normally, the future price is higher, a situation known as contango. Backwardation is normally the sign of a supply shortage, causing traders to compete to get the product immediately.


**Balance of payments**
- A term used to describe a country's transactions with the rest of the world. The import and export of goods and services are captured in the current account, which also includes investment income and transfers (such as expatriate workers sending money home). The capital account captures financial transactions such as foreign direct investment or purchases of bonds and equities. These will balance in the sense that a current-account deficit (or surplus) must be offset by a capital-account surplus (or deficit).

**Balance-sheet**
- In accounting, a statement of the assets and liabilities of a business. It must balance in the sense that assets equal liabilities. The assets such as cash or equipment or inventory are being used in the business; the liabilities show how those assets were funded whether in the form of debt (owed to creditors) or equity (owed to shareholders).

**Bank rate**
- Term used in Britain to describe the official rate set by the Bank of England when it pays interest to commercial banks. By manipulating this rate, the Bank of England affects the level of rates that businesses and consumers pay to borrow money.

**Bank run**
- In a crisis, bank depositors may start to doubt they will get their money back. So they may demand to withdraw it. Since banks have lent out this money, it is impossible for them to repay all depositors instantly. The bank may fail. To avoid this, most countries have schemes of deposit insurance.

**Banks**
- Institutions at the heart of the financial system. Commercial banks take in deposits and make loans, thereby creating money. In a crisis, banks may cease lending (or insist on the repayment of past loans) causing immense economic damage. Investment banks advise on transactions such as acquisitions and make markets in financial assets such as bonds and shares. Many institutions act as both commercial and investment banks.



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# GENERAL ENGLISH for All Competitive Exams

## SPOT THE ERROR

01. His cellphone is / different and costlier / than mine.
(a) No error (b) than mine
(c) His cellphone is
(d) different and costlier

02. The research fellow defended / his thesis scholarly / and obtained the degree.
(a) No error
(b) his thesis scholarly
(c) and obtained the degree
(d) The research fellow defended

03. As is usual with stories of this genre, / in spite of their varying socio political realities, / the youngsters have fallen in love / with each other madly.
(a) he youngsters have fallen in love
(b) with each other madly
(c) in spite of their varying socio political realities
(d) As is usual with stories of this genre

04 She is the very ambitious woman / I have ever / come across.
(a) I have hard ever
(b) She is
(c) the very ambitious woman
(d) come across

05 He was enough tall / to be admitted / into the armed forces.
(a) into the armed forces
(b) to be admitted
(c) No error
(d) He was enough tall

06.The knight was received / compliments from the king / for his bravery.
(a) No error
(b) for his bravery
(c) compliments from the king
(d) The knight was received

07. The helicopter of the enemies / hovered exact / over their bunker.
(a) No error (b) hovered exact
(c) The helicopter of the enemies
(d) over their bunker.

08. Fortunately, he passed the exams / with dint of sheer hard work and diligence.
(a) sheer hard work and diligence
(b) with dint of (c) No error
(d) Fortunately, he passed the exams

09.The child was irritable / because she had not / soundly slept / the previous night.
(a) soundly slept
(b) The child was irritable
(c) the previous night
(d) because she had not

10. He has always been / quite careless for / his own safety.
(a) quite careless for
(b) He has always been
(c) No error
(d) his own safety

11. These experiments had been going on since several months.
(a) These experiments
(b) had been going on
(c) No error
(d) since several months.

12. Every Saturday, your mother prepares a pudding, isn't she?
(a) isn't she
(b) Every Saturday, your mother
(c) prepares a pudding
(d) No error

13. The people living in coastal areas were evacuated by time.
(a) were evacuated
(b) living in coastal areas
(c) by time
(d) The people

14. During the seventeenth century there were great developments at the sphere of knowledge.
(a) During the seventeenth century
(b) there were great developments
(c) No error
(d) at the sphere of knowledge.

15. The gentleman had a suitcase full with wigs, ornaments and dresses.
(a) a suitcase full with
(b) The gentleman had
(c) wigs, ornaments and dresses.
(d) No error

16. You should tell these children to complete their projects himself.
(a) You should tell
(b) No error
(c) these children to complete
(d) their projects himself.

17. Open your books at page tenth.
(a) No error (b) Open your
(c) page tenth (d) books at

18. If you are going downhill you can go much fast.
(a) No error
(b) If you are going downhill
(c) much fast.
(d) you can go

19. A misunderstanding has crept between he and his sister.
(a) and his sister
(b) between he
(c) has crept
(d) A misunderstanding

20. If I was you, I would not lose temper in this situation.
(a) If I was you (b) in this situation
(c) I would not (d) lose temper

21. Scarcely had he took the medicine when his headache was gone.
(a) when his headache was gone
(b) No error
(c) took the medicine
(d) Scarcely had he

22. Contented people seldom complaint against their fate.
(a) their fate (b) against
(c) Contented people
(d) seldom complaint

23. At one time birds and animals lived peaceful together.
(a) peaceful together.
(b) birds and animals lived
(c) No error (d) At one time

24. You must reach the airport on time either you will miss your flight.
(a) either you will
(b) miss your flight
(c) the airport on time
(d) You must reach

25. If you study hard, you surely got selected for the scholarship.
(a) for the scholarship.
(b) you surely got selected
(c) No error
(d) If you study hard

26.The meeting was held upon / for an hour/ due to non-availability / of the committee members.
(a) of the committee members.
(b) due to non-availability
(c) for an hour
(d) The meeting was held upon

27.No talking / on the dinner table / is an absolute rule.
(a) No talking (b) No Error
(c) on the dinner table
(d) is an absolute rule.

28. The number of students / attending their classes / are constantly decreasing / in our university.
(a) The number of students
(b) attending their classes
(c) in our university
(d) are constantly decreasing

29. One of the students is always / late to the class; he has been warn / by the teacher many times; / but still, he keeps on being late.
(a) One of the students is always
(b) but still, he keeps on being late
(c) by the teacher many times
(d) late to the class; he has been warn

30. The man who / was committed / the theft last night/ was caught this evening.
(a) was caught this evening.
(b) was committed
(c) The man who
(d) the theft last night

31. Usually, Ratheesh hasn't / take part in these types / of events because of / his hectic schedule.
(a) take part in these types
(b) of events because of
(c) his hectic schedule

32. There can be precious / diamonds and metals / in the surface / just below you.
(a) diamonds and metals
(b) just below you.
(c) in the surface
(d) There can be precious

33. The boy, as well as / his friends, were / absent from the class / when the teacher came.
(a) absent from the class
(b) when the teacher came
(c) his friends, were
(d) The boy, as well as

34.The investors were / put off by the dirty / visage of the workshop.
(a) visage of the workshop
(b) put off by the dirty
(c) No error
(d) The investors were

35.Psychology has been / defined the scientific study of / human psyche and behaviour.
(a) defined the scientific study of
(b) Psychology has been
(c) human psyche and behaviour
(d) No error

36.It is nothing else than / sheer foolishness that / you have decided / to resign.
(a) It is nothing else than
(b) sheer foolishness that
(c) to resign
(d) you have decided


37. "Mrs. Pooja is / very busy at / the moment." / "All right. I had been waiting."
(a) the moment."
(b) "All right. I had been waiting."
(c) very busy at
(d) "Mrs. Pooja is

38. Everyone was surprised / at his indefatigable courage and determination / to achieve what he desired.
(a) Everyone was surprised
(b) To achieve what he desired
(c) No error
(d) At his indefatigable courage and determination

### ANSWERS

1.d 2.b 3.d 4.c 5.d 6.d 7.b
8.b 9.a 10.a 11.d 12.a 13.c 14.d
15.a 16.d 17.c 18.c 19. b 20. a 21.c
22.d 23.a 24.a 25.b 26.d 27. b 28.d
29.d 30.b 31.d 32.c 33.c 34.c 35.a
36.a 37.b 38.c

**KVR Sir,** Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# విద్య, ఉద్యోగ సమాచారం




**ఏపీ ఈఏపీసెట్-2024 నోటిఫికేషన్ విడుదల**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి మార్చి 11 ప్రకటన విడుదల చేసింది. ఈసారి ఈఏపీసెట్ పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ నిర్వహించనుంది. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలు, ప్రైవేట్ కాలేజీల్లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు గానూ ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అర్హులైన అభ్యర్థులు మార్చి 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 15వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకునే సమయంలో ఓసీ అభ్యర్థులు రూ.1200, బీసీ అభ్యర్థులు రూ.1100, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.1000 రిజిస్ట్రేషన్ ఫీజు కింద చెల్లించాల్సి ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు**

- ఏపీ ఈఏపీసెట్ 2024 నోటిఫికేషన్ విడుదల తేదీ: మార్చి 11, 2024.
- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: మార్చి 12, 2024.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: ఏప్రిల్ 15, 2024.
- ఏపీ ఈఏపీసెట్ పరీక్ష తేదీలు: మే 13 నంచి 19 వరకు, 2024.

**సీఏపీఎఫ్‌లో 4,187 ఎస్ఐ పోస్టులు**

ఢిల్లీ పోలీస్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లో ఎస్ఐ ఖాళీల భర్తీకి నిర్వహించే రిక్రూట్‌మెంట్ టెస్ట్ నోటిఫికేషన్‌ను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) విడుదల చేసింది. మొత్తం 4,187 ఖాళీలను భర్తీ చేయనున్నారు.

వీటిలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ)లో సబ్ ఇన్‌స్పెక్టర్ (జీడీ)- 4001 ఖాళీలు, ఢిల్లీ పోలీస్ విభాగంలో ఎస్ఐ (ఎగ్జిక్యూటివ్) పురుషులు-125, మహిళలు-61 ఖాళీలు ఉన్నాయి. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉన్నవారు అర్హులు.

2024 ఆగస్టు 1 నాటికి వయస్సు 20-25 ఏండ్ల మధ్య ఉండాలి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, పీఈటీ/పీఎస్‌టీ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్య పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్‌లో మార్చి 28లోగా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: https://ssc.gov.in చూడవచ్చు.

**4,660 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ**

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ లలో మొత్తం 4,660 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 15వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా.. మే 14 వరకు అప్లయ్ చేసుకోవచ్చు. రాత




పరీక్ష, ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్ తదితరాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

**ఆర్ఆర్‌బీ రీజియన్లు:** అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, కోల్‌కతా, మాల్డా, ముంబయి, ముజఫర్‌పూర్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

**అర్హతలు:** దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్సై ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

**ఎంపిక :** రాత పరీక్ష, సీబీటీ, ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక ఉంటుంది.

**జీతం:** పోస్టులను బట్టి రూ.21700 నుంచి రూ.35000 వరకు

**వయోపరిమితి:** కానిస్టేబుల్ పోస్టులకు 18-28
ఎస్సై పోస్టులకు 20-28

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం : ఏప్రిల్ 15
దరఖాస్తులకు చివరితేదీ : మే 14
వెబ్‌సైట్: https://rpf.indianrailways.gov.in/RPF/

**నాల్కోలో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ పోస్టులు**

మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జీ, కెమికల్ తదితర విభాగాలలో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ పోస్టుల భర్తీకి ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని భారత ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (నాల్కో) ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 65% మార్కులతో బీఈ, బీటెక్, ఉత్తీర్ణతతో పాటు గేట్-2023 అర్హత సాధించి ఉండాలి. మార్చి 04 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభంకానుండగా.. ఏప్రిల్ 02 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం ఖాళీలు : 277
పోస్టులు: గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ
విభాగాలు : మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జీ, కెమికల్
వయస్సు : 30 ఏండ్లు దాటకుడదు.
జీతం : రూ.40,000 నుంచి రూ.1,40,000 వరకు
అర్హతలు: బీఈ, బీటెక్, ఉత్తీర్ణతతో పాటు గేట్-2023 అర్హత సాధించి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం : మార్చి 04
దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 02
వెబ్‌సైట్ : https://nalcoindia.com

**షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) కోర్సుల్లో ప్రవేశాలు**

పోస్టులు: ఎస్ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)
మొత్తం ఖాళీలు: 15
అర్హతలు: కనీసం 60 శాతం మార్కులతో ఇంగ్లిష్ సబ్జెక్టు పదోతరగతి/ఇంటర్ ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఎమ్మెస్సీ/బీఈ లేదా బీటెక్ లేదా ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లేదా ఐటీ లేదా తత్సమాన) కోర్సు ఉత్తీర్ణత లేదా బీసీఏ/బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ఐటీ)తోపాటు ఎంసీఏ ఉత్తీర్ణులు అర్హులు.
నోట్: అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. దీనితోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
ఎంపిక: దరఖాస్తు చేసిన అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఎస్-ఎస్‌బీ ఇంటర్వ్యూ ద్వారా
శిక్షణ: ఎంపికైన అభ్యర్థులకు లెఫ్టినెంట్ ర్యాంక్ హోదాలో ఉద్యోగావకాశం కల్పిస్తారు. ఎజిమలలోని ఐఎన్ఏలో శిక్షణ ఇస్తారు.
ప్రొబేషనరీ పీరియడ్: రెండేండ్లు
దరఖాస్తు చివరితేదీ: మార్చి 12
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

**మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు డీఎస్సీ**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ-డీఎస్సీ)ల షెడ్యూల్‌ను మార్చాలంటూ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ 2024 పరీక్షలషెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. కొత్త తేదీల ప్రకారం మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉపాధ్యా నియామాక పరీక్షలు (డీఎస్సీ) నిర్వహిస్తారు. ఇప్పటికే టెట్ పరీక్షలు పూర్తికాగా ఫలితాలు వెల్లడించవల్సి ఉంది.

**డీఎస్సీ 2024 కొత్త షెడ్యూల్ ...**

- మార్చి 20 నుంచి అభ్యర్థులు ఎగ్జాం సెంటర్లు ఎంచుకోవడానికి వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలి.
- మార్చి 25 నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. రోజుకు రెండు సెషన్ల చొప్పున మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ మొత్తం 10 సెషన్లలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పరీక్ష నిర్వహిస్తారు.
- టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులకు ఏప్రిల్ 7న ప్రాథమిక పరీక్ష అయిన ఇంగ్లీష్ ప్రొఫీషియన్సీ టెస్టు ఉంటుంది.
- స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటి, ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పరీక్షలను ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తారు.

**నీట్ దరఖాస్తు గడువు పొడిగింపు..**

దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ యూజీ) పరీక్ష దరఖాస్తు గడువును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పొడిగించింది. ఈ నెల 16 వరకు గడువును పొడిగిస్తూ ఎన్‌టీఏ నిర్ణయం తీసుకున్నది. నీట్ ఎగ్జామ్ మే 5న దేశవ్యాప్తంగా జరుగనున్నది. ఈ పరీక్ష ఆంగ్లం, హిందీ, తెలుగుతోపాటు మొత్తం 13 భాషల్లో పెన్ను, పేపర్ విధానంలో నిర్వహించనున్నారు. నీట్ పరీక్షకు రికార్డు స్థాయిలో 25 లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే.. ఈ ఏడాది 4.2 లక్షలకుపైగా దరఖాస్తులు అధికంగా వచ్చాయి. గడువు పొడిగించడంతో మరింత పెరిగే అవకాశం ఉంది. 1.09లక్షల ఎంబీబీఎస్ సీట్లు, 26వేల డెంటల్ సీట్లు.. యునాని, హోమియోపతి, వెటర్నరీ, ఆయుర్వేదం, నర్సింగ్ విభాగాల్లో ఖాళీగా ఉన్న సుమారు 2 లక్షల సీట్లను నీట్‌లో ర్యాంకు ద్వారా భర్తీ చేస్తారు.



# రైల్వేలో 9,144 పోస్టులు

ఇటీవల 5 వేలకు పైగా అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరించిన రైల్వే శాఖ.. తాజాగా మరో భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సారి 9144 టెక్నీషియన్ పోస్టులను దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో వివిధ విభాగాల్లో భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిల్లో టెక్నీషియన్ గ్రేడ్-1 సిగ్నల్ పోస్టులు 1092 ఉండగా.. టెక్నీషియన్ గ్రేడ్ 3 ఉద్యోగాలు 8,052 వరకు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 21 RRB రీజియన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనుంది. దరఖాస్తు స్వీకరణ మార్చి 9వ తేదీ నుంచి ప్రారంభమైంది.

**ఆర్ఆర్‌బీ రీజియన్ వారీగా పోస్టుల వివరాలు..**

మొత్తం పోస్టుల సంఖ్య: 9,144.
ఆర్ఆర్‌బీ అహ్మదాబాద్ పోస్టులు: 761
ఆర్ఆర్‌బీ అజ్మేర్ పోస్టులు: 522
ఆర్ఆర్‌బీ బెంగళూరు పోస్టులు: 142
ఆర్ఆర్‌బీ భోపాల్ పోస్టులు: 452
ఆర్ఆర్‌బీ భువనేశ్వర్ పోస్టులు: 150
ఆర్ఆర్‌బీ బిలాస్‌పూర్ పోస్టులు: 861
ఆర్ఆర్‌బీ చండీగఢ్ పోస్టులు: 111
ఆర్ఆర్‌బీ చెన్నై పోస్టులు: 833
ఆర్ఆర్‌బీ గువాహటి పోస్టులు: 624
ఆర్ఆర్‌బీ జమ్ము అండ్ శ్రీనగర్ : 291
ఆర్ఆర్‌బీ కోల్‌కతా పోస్టులు: 506
ఆర్ఆర్‌బీ మాల్డా పోస్టులు: 275
ఆర్ఆర్‌బీ ముంబయి పోస్టులు: 1284
ఆర్ఆర్‌బీ ముజఫర్‌పూర్ పోస్టులు: 113
ఆర్ఆర్‌బీ పట్నా పోస్టులు: 221
ఆర్ఆర్‌బీ ప్రయాగ్‌రాజ్ పోస్టులు: 338
ఆర్ఆర్‌బీ రాంచీ పోస్టులు: 350
ఆర్ఆర్‌బీ సికింద్రాబాద్ పోస్టులు: 744
ఆర్ఆర్‌బీ సిలిగురి పోస్టులు: 83
ఆర్ఆర్‌బీ తిరువనంతపురం పోస్టులు: 278
ఆర్ఆర్‌బీ గోరఖ్‌పూర్ పోస్టులు: 205

టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు బీఎస్సీ, బీఈ/బీటెక్, డిప్లొమా (ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఇన్‌స్ట్రుమెంటేషన్)లో ఉత్తీర్ణులై ఉండాలి. టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టులకైతే మెట్రిక్యులేషన్ లేదా ఎస్ఎస్ఎల్‌సీ, ఐటీఐలో (ఎలక్ట్రీషియన్, వైర్‌మ్యాన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, మెకానిక్ పవర్ ఎలక్ట్రానిక్స్, మెకానిక్, ఫిట్టర్, వెల్డర్, పెయింటర్ జనరల్, మెషినిస్ట్, కార్పెంటర్, ఆపరేటర్ అడ్వాన్స్‌డ్ మెషిన్ టూల్, మెషినిస్ట్, మెకానిక్ మెకానిక్, మెకానిక్ మెకాట్రానిక్స్, మెకానిక్ డీజిల్, మెకానిక్ మోటార్ వెహికిల్, టర్నర్, ఆపరేటర్ అడ్వాన్స్‌డ్ మెషిన్ టూల్, గ్యాస్ కట్టర్, హీట్ ట్రీటర్, ఫౌండ్రీమ్యాన్, ప్యాటర్న్ మేకర్, మౌల్డర్ తదితర బ్రాంచ్‌లలో ఏదైనా ఒకదానిలో ఉత్తీర్ణత) లేదా 10+2 (ఫిజిక్స్, మ్యాథ్స్) లో తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: జులై 1, 2024 నాటికి టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్ పోస్టులకు 18 నుంచి 36 ఏళ్లు నిండి ఉండాలి. టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టులకు 18 నుంచి 33 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఇక ఎస్సీ/ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు 10 నుంచి 15 ఏళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆసక్తికలిగిన వారు ఏప్రిల్ 8, 2024వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ/ ఎస్టీ/ మాజీ సైనికోద్యోగులు/ మహిళలు/ ట్రాన్స్‌జెండర్/ మైనారిటీ/ ఈబీసీ అభ్యర్థులకు రూ.250, ఇతరులు రూ.500 చొప్పున చెల్లించాలి. కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ రాత పరీక్ష, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఇతర వివరాలకు cell 959200 1188, వెబ్‌సైట్: https:// indianrail-ways. gov.in చూడండి.

సూర్య
బుధవారం 13 మార్చి 2024

## పదవ తరగతి పరీక్షల ప్రత్యేకం

# 10కి 10 సాధించండిలా....

**10వ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ. పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగావకాశాలలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి. రెండు తెలుగు రాష్ట్రాలలో ఈనెల 18వ తేదీ నుంచీ 10వ తరగతి పరీక్షలు ప్రారంభమౌతున్నాయి. ఈనేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులకు 100% మార్కుల సాధన కోసం నిపుణులు అందిస్తున్న సూచనలు .......**

### 100% మార్కుల కోసం మాథ్స్ టిప్స్

- వందకు వంద మార్కులు నమ్మకంగా పొందగలిగే సబ్జెక్టు మ్యాథ్స్. విద్యార్థి జీవితంలో ఉన్నత విద్యలో సైతం మ్యాథ్స్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే చిన్నతనంలో మ్యాథ్స్‌పై పట్టు సాధిస్తే భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. ప్రతి అంశం కాన్సెప్ట్‌ను ముందుగా నేర్చుకుని తరువాత లెక్కలను ఎక్కువ సార్లు సాధన చేయాలి.
- సూత్రాలు, సిద్ధాంతాలు, పద్దతుల కోసం ఒక రిజిష్టరు పెట్టుకోవాలి.ఎక్కువసార్లు సాధన (ప్రాక్టీస్) చేయాలి.
- సులభమైన సమస్యలు ముందు సాధించాలి.
- గడచిన సంవత్సరం ప్రశ్నాపత్రాలను బాగా సాధించి, ఏ టాపిక్ నుండి ఎక్కువ సమస్యలు వస్తున్నాయో గుర్తించాలి.

### ఫిజికల్ సైన్స్

- పి.యస్.లో పాఠాలను అధ్యయనం చేసేటపుడే నిజ జీవిత అంశాలతో అన్వయం చేసుకుంటూ చదివితే బాగా గుర్తుంటాయి. పరీక్షల్లో సైతం సులభంగా రాయవచ్చు.
- పటాలను బాగా ప్రాక్టీసు చేయాలి.రసాయన శాస్త్రంలో సమీకరణాలను గుర్తుంచుకోవాలి.
- పి.యస్. ప్రశ్నాపత్రంలో 16 ప్రశ్నలు ఉంటాయి. ఒక మార్కు ప్రశ్నలు ఆరు, 2 మార్కుల ప్రశ్నలు 4, నాలుగు మార్కుల ప్రశ్నలు 3, ఎనిమిది మార్కుల ప్రశ్నలు 3 ఇవ్వబడతాయి.
- పెద్ద ప్రశ్నలు కేవలం 6 ఉన్నాయి. వీటిని చదవడం ద్వారా స్టూడెంట్స్ 36 మార్కులు సంపాదించవచ్చు. ఏవరేజ్ విద్యార్థులు సుమారు 80% మార్కులు సులభంగా సంపాదించవచ్చు.
- నూటికి 95 మార్కుల కంటే ఎక్కువ రావాలంటే టెక్స్ట్ బుక్ కూలంకషంగా చదవడం, నోట్సు తయారు చేసుకొని పకడ్బందీ ప్రణాళికతో చదవటం తప్పనిసరి.
- పరీక్షలలో మంచి దస్తూరికి ప్రాధాన్యం ఉంటుంది.
- మార్జిన్‌ను ఎడమప్రక్కన ప్రశ్న నెంబరు, కుడిప్రక్కన పాయింట్ నెంబరు వ్రాస్తే బాగుంటుంది.

### బయాలజీ

- ప్రశ్నాపత్రం జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు చదవాలి. కంగారుగా చదవకూడదు. ప్రశాంతంగా ఉండాలి. చదివేటప్పుడు,ఆ ప్రశ్నకి రాయాల్సిన జవాబుని కన్ఫమ్ చేసుకున్నాక వ్రాయాలి.
- ప్రశ్నలు, అన్నీ ఆన్సర్ చేయాలంటే తప్పనిసరిగా టెక్స్ట్‌బుక్ చదవాలి.
- ప్రతి లెసన్‌లో ఉన్నటువంటి ఎక్స్‌పరిమెంటల్ ప్రశ్నలు, డయాగ్రమ్ బేస్డ్ ప్రశ్నలు తప్పనిసరిగా నేర్చుకోవాలి. ఇవి 8మార్కుల ప్రశ్నలుగా వస్తాయి. సులభంగా పాస్ అవడానికి అవకాశం ఉంటుంది.
- డయాగ్రమ్స్ నీట్‌గా వేయాలి. వాటికి భాగాలు కరక్ట్‌గా లేబుల్ చేయాలి. ఎప్పుడయితే డయాగ్రమ్ కరక్ట్‌గా ఉంటుందో, దానికి సంబంధించిన మాటర్‌ని సరిగ్గా చూడకుండానే మార్క్స్ పడే అవకాశం ఉంది.
- కొన్ని లెసన్స్‌లో ఉండే "ప్రికాషనరీ క్వశ్చన్స్, శ్లోగన్స్, ప్రశ్నలు అడగటం" అనేవి లేకుండా ప్రశ్నాపత్రం ఉండదు. కాబట్టి వీటిలో ఏమీ వదలకుండా చదవాలి.
- పట్టికలో కొంత సమాచారం ఇచ్చి వాటిని ఆధారంగా చేసుకొని ప్రశ్నలు వస్తున్నాయి. ఇలాంటి వాటివలన మార్కులు సులభంగా వస్తాయి. ఎందుకంటే వాటి జవాబులు అక్కడే ఉంటాయి. కాబట్టి కన్ఫ్యూజ్ అవకుండా ఒకటికి రెండుసార్లు వాటిని చదివి జవాబు రాయాలి.
- టెక్స్ట్‌బుక్‌లో తెలిపిన సైంటిస్టులు, వారి ఇన్వెన్షన్స్ మరియు డిస్కవరీలు చూసుకోవాలి.



### English

- It is important to read the 'A' reading giving stress on the vocabulary, spellings of comprehension as it is given for more marks. Comprehension-10m. Vocabulary 12m, spelling 6m.
- Read one word substitutes given in 1st, 4th and 5th units.
- Be thorough with the given vocabulary part in 1st, 2nd, 3rd, 4th unit giving importance to positive, negative qualities, Greek & Latin words, exclamations, reduplicatives, prefixes & suffixes.
- Practice framing 'wh, how' questions in 'C' reading.
- Practice grammar thoroughly. (Relative pronoun, voice, adverbial clauses, prepositions, verb forms, language functions.)
- Practice the table given under interpretation of non-verbal information.
- Conversation should consistof atleast 7to10 exchanges with correct punctuation, capital letters and cohesive devices.
- Write biographical sketch, diary, entry, letter writing following their formats.

### తెలుగు

- తెలుగును మాతృ భాషేకదా అని తేలికగా తీసుకోవద్దు. పద్య,గద్య భాగాలతో పాటు వ్యాకరణం పై శ్రద్ధ వహించటం ద్వారా తెలుగులో పూర్తి మార్కులు సాధించవచ్చు.
- మాతృభావన, వెన్నెల, భిక్ష పాఠాలకు సంబంధించిన పద్యాలు, ప్రతిపదార్థాలు నేర్చుకోవాలి.శతకమధురిమ, సముద్రలఘనంలోని కంఠస్థ పద్యాలు నేర్చుకోవాలి.
- సంఘటన క్రమం – రామాయణంలోని బాల, అయోధ్యకాండలు నేర్చుకోవాలి.
- అపరిచిత పద్యాలు – అర్థవంతంగా చదవాలి.
- కవి పరిచయాలు, పద్యభాగం కలిగిన పాఠాల నుండి నేర్చుకోవాలి. ప్రక్రియలు గద్యభాగం కలిగిన పాఠాల నుండి నేర్చుకోవాలి.
- ఉపవాచకంలోని పాత్ర స్వభావాలు నేర్చుకోవాలి.
- పద్యభాగానికి సంబంధించిన పాఠాలలోని ప్రశ్నలు నేర్చుకోవాలి. అరణ్య, కిష్కింద, సుందర, యుద్ధ కాండలలోని ప్రధాన ప్రశ్నలను చదవాలి.
- లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రశ్నావళి పట్ల అవగాహన కలిగివుండాలి.

వ్యాకరణాంశాలు అన్నీ పాఠ్యాంశాలకు సంబంధించినవి, పాఠ్య పుస్తకం చివర ఉన్న అంశాలు నేర్చుకోవాలి. (అలంకారము, గణవిభజన, అర్థాలు, పర్యాయపదాలు, ప్రకృతి–వికృతులు, సంధులు, సమాసాలు, జాతీయాలు గుర్తించడం,ఆధునిక వచనం, వాక్యాల భేదాలు)

- ప్రశ్నాపత్రాన్ని బాగా చదివిన తర్వాతే వ్రాయడం ప్రారంభించాలి.ప్రశ్న నెంబరు తప్పక వేయాలి.
- బాగా తెలిసిన జవాబును ముందుగా ప్రారంభించాలి.
- చేతి వ్రాత చక్కగా ఉండే విధంగా చూసుకోవాలి. అక్షరదోషాలు లేకుండా జాగ్రత్త పడాలి.
- చెత్తరాతలు, పాస్‌చేయమని ప్రార్థనలు వ్రాయకండి.

### హిందీ

- టెక్స్ట్‌బుక్ రీడింగ్‌ను తప్పనిసరిగా చేయాలి.
- టెక్స్ట్‌బుక్‌లో లెసన్స్ చివర ఉన్న వ్యాకరణాంశాలను (భాషా కీ బాత్) బాగా సాధన చేయాలి.
- ఏదైనా సమాధానం తెలియని ప్రశ్నకు ఒకటికి రెండు సార్లు మళ్ళీ ప్రశ్నను చదివి సమాధానం వ్రాయటానికి ప్రయత్నించాలి, అంతేగాని ఆ ప్రశ్నకు సమాధానం తెలియలేదని ఆందోళన చెందకూడదు.
- సారాంశ్ వ్రాసేటపుడు కవి పరిచయ్ తప్పని సరిగా వ్రాయాలి.వ్యాసం (నిబంధ్) వ్రాసేటపుడు సైడ్ హెడ్డింగ్స్ ను తప్పనిసరిగా పెట్టాలి.
- వ్యాకరణాంశాలను దోషాలు లేకుండా వ్రాయాలి.
- కవి పరిచయ్ వ్రాసేటపుడు 'కవి కా నామ్, కాల్, రచనాయే, విశేషతా'ను తప్పనిసరిగా నేర్చుకొని సాధన చేయాలి.
- 1,2,4,7,8,9,10 పాఠాలు కవి పరిచయాలను బాగా నేర్చుకోవాలి. 1,2,3,4,5 పాఠాల సారాంశాలను బాగా చదవాలి. సారాంశ్ రాసేటపుడు కవి పరిచయ్‌ను వ్రాసి, 'సారాంశ్'ను కనీసం 7లేక8 పాయింట్లకు తగ్గకుండా వ్రాయాలి.
- 3 మార్కుల ప్రశ్నలను మొదట ఐదు పాఠాలలో బాగా చదవాలి.
- ఉపవాచకం ప్రశ్నలను తప్పని సరిగా చదవాలి.
- 'పత్ర్ లేఖన్' వ్రాసేటపుడు స్థాన్, దినాంక్, సంబోధన్, పతా'ను తప్పని సరిగా వ్రాయాలి.
- 'తత్సమ్, తద్భవ్, ముహావరా,సమాస్, క్రియా విశేషణ్'లను బాగా నేర్చుకొని సమాధానాలు ప్రశ్నలోనే ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా గమనించి పెట్టాలి.

### సాంఘికశాస్త్రంలో పాటించవలసిన మెలకువలు

- సాంఘికశాస్త్రంలో స్లోగన్స్ లేదా నినాదాలతో కూడిన ప్రశ్నలు, ఫుల్‌ఫామ్స్ లేదా అబ్రివియేషన్స్ సంబంధించిన ప్రశ్నలు బాగా చదవాలి.
- ఒకమార్కు ప్రశ్నలు 12, రెండు మార్కుల ప్రశ్నలు 8, నాలుగు మార్కుల ప్రశ్నలు 8, ఎనిమిది మార్కుల ప్రశ్నలు 5, మొత్తం 33 ప్రశ్నలు ఇస్తారు.
- ఒకమార్కు ప్రశ్నకు రెండు పాయింట్స్, రెండు మార్కుల ప్రశ్నకు 4 పాయింట్స్, నాలుగు మార్కుల ప్రశ్నలకు 6 నుండి 8 పాయింట్స్, ఎనిమిది మార్కుల ప్రశ్నలకు 10 నుండి 12 పాయింట్స్ వ్రాయాలి.
- ప్రతి ప్రశ్నకు సమాధానాన్ని సబ్–హెడింగ్‌తో మొదలు పెట్టాలి.
- జవాబులను పాయింట్స్ వారీగా వ్రాస్తే మంచి మార్కులు వస్తాయి.
- సాంఘికశాస్త్రంలో 1,3,4,10,11,13,19,20,21 – పాఠాలను బాగా చదవాలి. దాదాపు 60 నుండి 70% ప్రశ్నలు వీటినుండి వస్తాయి.
- సమాచార నైపుణ్యాలను బాగా సాధన చేయాలి. దాదాపు 30 మార్కులను వీటిద్వారా సాధించవచ్చు.
- మ్యాప్ పాయింట్ ద్వారా 11 నుండి 12 మార్కులు సాధించవచ్చు.
- సమకాలీన అంశాలతో కూడిన ప్రశ్నలను బాగా చదవాలి. ఉదాహరణకు జానాభా, పర్యావరణం, గ్లోబల్ వార్మింగ్,లమొ॥వి.

---

- పదవ తరగతి పరీక్షల టైం టేబుల్ ను పరిశీలించి వివిధ సబ్జెక్టులకు సొంత స్టడీప్లాన్ తయారు చేసుకోండి. ప్రణాళికా బద్ధంగా ప్రిపేర్ కండి.
- పరీక్ష ముందు రివిజన్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వండి. ఈ సమయంలో కొత్త అంశాల జోలికి వెళ్లకండి.
- మీకు ఎదురయ్యే అన్ని సందేహాలను ఉపాధ్యాయులతో మాట్లాడి నివృత్తి చేసుకోండి.
- విద్యార్థులు హాల్ టికెట్లో పేరు, పుట్టిన తేదీ, ఫోటో తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలి, ఏదైనా తప్పు ఉంటే మీ స్కూలు హెడ్మాస్టర్ గారి చేత సరి చేయించుకోవాలి.
- పరీక్ష ముందురోజు రాత్రి తగినంత (6 నుండి 7 గంటలు) నిద్ర పోవాలి.
- పరీక్షల సమయంలో సాత్విక ఆహారం తీసుకోవాలి. మసాలాలను, మాంసాహారాన్ని సాధ్యమైనంత వరకు మానివేయాలి.
- ముందురోజు పరీక్ష కేంద్రాన్ని ఒకసారి సందర్శించండి. తద్వారా పరీక్ష రోజు పరిసరాలు అలవాటౌతాయి.
- పరీక్ష కేంద్రానికి కనీసం అరగంట ముందుగా చేరుకోవాలి.
- ప్రశ్నాపత్రం తీసుకున్న వెంటనే జవాబులు రాయకుండా ప్రశ్నాపత్రాన్ని బాగా చదవాలి.
- ప్రతి ప్రశ్నకు సమాధానాన్ని సబ్–హెడింగ్‌తో మొదలు పెట్టాలి.
- జవాబులను పాయింట్స్ వారీగా రాస్తే మంచి మార్కులు వస్తాయి.
- పేపర్లో సమాధానాలను చక్కని దస్తూరి తో రాయాలి ప్రశ్నపూర్తిగా చదివిన తర్వాతే సమాధానం రాయాలి జవాబులలో ముఖ్యాంశాలను హైలెట్ చేయండి.
- చక్కని దస్తూరితో మొదటి నుండి చివరి వరకు ఒకే రకంగా రాయాలి. పరీక్ష రాయడం పూర్తి అయిన తరువాత మళ్ళీ ఒకసారి సరిచూసుకోవాలి.
- ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే అంతిమ విజయం మీదే

– విష్ యు ఆల్ ద బెస్ట్

### గ్రేడింగ్ విధానం

| గ్రేడ్ | మార్కులు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|
| A1 | 91 to 100 marks | 10 |
| A2 | 81 to 90 marks | 9 |
| B1 | 71 to 80 marks | 8 |
| B2 | 61 to 70 marks | 7 |
| C1 | 51 to 60 marks | 6 |
| C2 | 41 to 50 marks | 5 |
| D1 | 35 to 40 marks | 4 |
| D2 | 0 to 34 marks | 3 |

# AP/ TS DSC స్పెషల్ బయాలజీ కంటెంట్

**1.** మొక్కలను ఎక్కువ కాలం అదే జాతికి చెందిన మొక్కల్లో ఉంచినప్పుడు పరపరాగ సంపర్కం జరుపుకునే సామర్థ్యం పెరుగుతుందని చార్లెస్ డార్విన్ ఏ సంవత్సరంలో నిరూపించాడు?

1. 1864 2. 1865
3. 1867 4. 1866

**2.** స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో అండం ప్రయాణించే మార్గం?

1. స్త్రీ బీజకోశం- స్త్రీబీజవాహిక-గర్భాశయం-అండశయం
2. అండాశయం- గర్భాశయం- స్త్రీ బీజవాహిక - స్త్రీ బీజ కోశం
3. స్త్రీబీజకోశం-స్త్రీబీజవాహిక-గర్భశయం
4. గర్భశయం-అండశాయం-స్త్రీబీజవాహిక

**3.** ఈ క్రింది వాటిలో ఏకలింగ పుష్పం కానిది?

1. సొరకాయ 2. బొప్పాయి
3. కాకర 4. ఉమ్మెత

**4.** గర్భవదికాలం ఆధారంగా ఈ క్రింది జీవులను ఆరోహణ క్రమంలో అమర్చండి?

1. గుర్రం-ఆవు-పిల్లి-ఎలుక
2. ఎలుక-పిల్లి-ఆవు-గుర్రం
3. గుర్రం-పిల్లి-ఎలుక-ఆవు
4. ఆవు-పిల్లి-ఎలుక-గుర్రం

**5.** సెంట్రో మియర్లుకండె తంతువులకు కలుపబడేదశ?

1. ప్రథమ దశ 2. మధ్యస్థ దశ
3. చలన దశ 4. అంత్యదశ..

**6.** కుటుంబ సంక్షేమ శాఖ వివరాల ప్రకారం మన దేశంలో ప్రతి ఏటా ఎంత శాతం మంది బాలికలు ప్రసవ సమయంలోనే చనిపోతున్నారు?

1. 18% 2. 20%
3. 21% 4. 22%

**7.** ఈ క్రింది వాటిలో అనిషేక జననం ప్రదర్శించే జీవి ఏది?

1. ఈస్ట్ 2. ప్లనేరియా
3. తేనెటీగ 4. వానపాము

**8.** బఠాని మొక్క నందు క్రింది ఏ లక్షణాన్ని మెండల్ఎంపిక చేయలేదు?

1. విత్తనం రంగు 2. పుష్పం ఉన్న స్థానం
3. విత్తన బరువు 4. కాండం పొడవు

**9.** లైంగిక క్రోమోజోములను కనుగొన్నవారు?

1. వాట్సన్, క్రిక్ 2. మాల్తస్
3. మోర్గాన్, సట్టన్ 4. A.R వాలెస్

**10.** క్రీ. శ.2000 సంవత్సరంలో ఏదేశంలోబఠాణి ఉన్నట్లుగా చారిత్రక ఆధారాలు ఉన్నాయి?

1. పాకిస్తాన్ 2. భారత్
3. ఆఫ్ఘనిస్తాన్ 4. చైనా

**11.** మెండల్ ప్రకారం యుగ్మ వికల్పాలకాలలోఉండే లక్షణం?

1. లక్షణానికి బాధ్యత వహించడం
2. బీజ కణాలు ఉత్పత్తి
3. అంతర్గత లక్షణంగా ఉండటం
4. జన్యుల జతలుగా ఉండడం

**12.** ఈ క్రింది ఆహారపు గొలుసులలో సరైన క్రమం?

1. గద్ద-ఎలుక-పాము-ధాన్యం
2. ధాన్యం-ఎలుక-పాము-గద్ద
3. పాము-గద్ద-ఎలుక-ధాన్యం
4. ఎలుక-పాము-ధాన్యం-గద్ద

**13.** కొల్లేరు సరస్సును భారత ప్రభుత్వం పక్షిసంరక్షణ కేంద్రంగా ప్రకటించిన సంవత్సరం?

1. 1999 సెప్టెంబర్ 2. 1999 అక్టోబర్
3. 1999 నవంబర్ 4.1999 డిసెంబర్

**14.** ఒక రైతు తన పంట పొలంలో కీటకాలను నివారించేందుకు తొండలను ప్రవేశపెట్టడం అనేది ఒక?

1. పర్యావరణ నైతికత పద్ధతి
2. జైవిక నియంత్రణ పద్ధతి
3. జైవిక వ్యవస్థాపనం
4. జైవిక వృద్ధి కరణం

**15.** 1952 జాతీయఅటవీవిధానం ప్రకారం భారతదేశం మొత్తం విస్తీర్ణంలో ఎంత శాతం అడవులు విస్తరించి ఉండాలి?

1. 23% 2. 33%
3. 21% 4. 36%

**16.** ఈ క్రింది వాక్యాలను పరిశీలించండి.


A: టానిన్లు, లేటెక్స్, జిగుర్లు, ప్రాథమిక జీవక్రియఉత్పన్నాలు

B- ప్రోటీన్లు, పిండి పదార్థాలు , ద్వితీయ జీవక్రియ ఉత్పన్నాలు

1. A, B రెండుసత్యాలు
2. A సత్యం, B అసత్యం
3. A అసత్యం, B సత్యం
4. A, B రెండుఅసత్యాలు

**17.** ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?

1. ప్లాటి హెల్మెంథీస్ - జ్వాలా కణాలు
2. ఆర్థ్రోపొడ- మల్పీజియన్ నాళికలు
3. మొలస్కా- మెటానెఫ్రీడియా
4. ప్రోటోజోవా- జల ప్రసరణ వ్యవస్థ




## హృదయంలో లబ్‌డబ్ శబ్దం రావడానికి కారణం ఏమిటి?

**18.** గుండెలో ఏ భాగంలో ఉండే రక్తంలో తక్కువ ఆక్సిజన్ ఉంటుంది?

1. కుడికర్ణిక, కుడిజఠరిక
2. ఎడమకర్ణిక, ఎడమజఠరిక
3. కుడికర్ణిక, ఎడమజఠరిక
4. ఎడమకర్ణిక, కుడిజఠరిక

**19.** ఈక్రిందివాటిని జతపరచండి?

1. ఉపజిహ్వక ( ) A. వాయువినిమయం
2. స్వరపేటిక ( ) B. పురుషుల్లో శ్వాస కదలిక
3. ఉదరవితానం ( ) C. ఆహార శ్వాస మార్గాలు
4. ప్రక్కటేముకలు ( ) D. స్త్రీ శ్వాస కదలిక భాగం
5. వాయుగోణులు ( ) E. స్వర తంత్రులు
F. కణశ్వాసక్రియ

1. C, E, B, D, A 2. D, E, C, B, A
3. F, E, D, C, B 4. A, B, C, D, F

**20.** హృదయంలో లబ్‌డబ్ శబ్దం రావడానికి కారణం ఏమిటి?

1. కవాటాల ద్వారా వేగంగా రక్తం ప్రవహించడం
2. ధమని, పుపుసకావాటలుమూసుకోవడం
3. ధమనిలో ద్విపత్ర, త్రిపత్ర కవాటాలు మూసుకోవడం
4. రక్తం జఠరికతో ప్రవేశించడం

21. పెప్సిన్: ప్రోటీన్లు:: లైపేజ్::————?

1. కార్బోహైడ్రేట్లు 2. కొవ్వులు
3. విటమిన్లు 4. సుక్రోజ్

22. $C_6H_{12}O_6$+ $6O_2$______ + $6H_2O$+ శక్తి......?

1. $6co_2$ 2.$C_6H_{12}O_6$
3. $6O_2$ 4. 12 $CO_2$

**23.** నేను ఒక విటమిన్‌ను నేను పప్పు ధాన్యాలు గింజలు,కూరగాయలు,కాలేయం,పాలు,మూత్రపిండాలు, మొదలుగువానిలో లభిస్తాను నా లోపం వల్ల మీకు నాడీ సంబంధ సమస్యలు కలుగుతాయి నేనెవరిని?

1. థాయమిన్ 2. పైరిడాక్సిన్
3. పాంటోథెనిక్ఆమ్లం 4. బయోటిన్

**24.** కాంతి ద్వారా నీటి అణువు విచ్చిన్నం చెందడం కాంతి చర్యలోని ఈ సోపానంలో ఉంటుంది?

1. మూడవసోపానం
2. మొదటి సోపానం
3. రెండవ సోపానం
4. రెండు,మూడు సోపానాలు

**25.** అయోడిన్ పరీక్ష ద్వారా కింది ఏ పదార్థాల ఉనికిని తెలుసుకోవచ్చు?

1. కొవ్వులు 2. మాంసం కృతులు
3. విటమిన్లు 4. పిండి పదార్థాలు

**26.** కిరణజన్య సంయోగక్రియకు సంబంధించి సరైన వాక్యం?

1. కాంతి శక్తి ఉష్ణ శక్తిగా మారుతుంది
2. కాంతి శక్తి రసాయన శక్తిగా మారుతుంది
3. కాంతి శక్తి విద్యుత్ శక్తిగా మారుతుంది
4. ఉష్ణ శక్తి రసాయన శక్తిగా మారుతుంది

**27.** మురుగునీటి చెరువుల వెంబడి ఈ చెట్లను పెంచడం వలన . అధిక మురికి నీటిని వేగంగా గ్రహించి మరియు స్వచ్ఛమైన నీటి ఆవిరిని వాతావరణం లోకి విడుదల చేస్తాయి?

1. వెదురు 2. టేకు
3. యుకాలిప్టస్ 4. ఎర్రచందనం

**28.** ఏ సంవత్సరంలో రాబర్ట్ బ్రౌన్ కణంలోని కేంద్రకాన్ని కనుగొన్నాడు?

1. 1665 2. 1674
3. 1831 4. 1839

**29.** ప్రపంచంలోని ఎంత శాతం జనాభాకు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేదు?

1. 20% 2. 25%
3. 30% 4. 35%

**30.** భారతదేశ ఉత్తర, మధ్య, తూర్పు ప్రాంతాల జల అవసరాలను తీర్చే నది?

1. గంగానది 2. గోదావరి
3. గంగోత్రి 4. పైవన్నీ

**31.** ఈక్రిందివాటినిలో సరిగా జతపరచిన వాటిని గుర్తించండి?

A. జీవశాస్త్ర పితామహుడు - అరిస్టాటిల్
B. వృక్షశాస్త్ర పితామహుడు - థియోఫ్రాస్టిస్
C. సూక్ష్మ జీవశాస్త్ర పితామహుడు - ఆంటోని వాన్ లీవన్‌హాక్
D. జంతుశాస్త్ర పితామహుడు - అరిస్టాటిల్
E. వర్గీకరణ శాస్త్ర పితామహుడు - కార్లస్ లినియస్

1. A, B, C, D, E 2. A, B, D, E
3. B, C, D, E 4. A, B, C, D

**జవాబులు :**

1)3 2)3 3)4 4)2 5)2 6)3 7)3
8)3 9)3 10)3 11)4 12)2 13)3
14)2 15)2 16)4 17)4 18)1 19)1
20)3 21)2 22)1 23)4
24)3 25)4 26)2 27)3
28)3 29)1 30)1 31)1




యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S.V.అకాడమీ,
తిరుపతి.


### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్ (suryaapragna71@gmail.com) కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## APPSC Recent Question Paper, Group-II

# GENERAL STUDIES

(గత వారం తరువాయి...)

**112.ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. డా. తల్లావఝుల పతంజలి శాస్త్రిని తన కవిత్వం మరియు కవితా సంకలన విభాగంలో తెలుగు భాషలో సాహిత్య అకాడమీ అవార్డు 2023తో సత్కరించారు.
2. డి.కె. చదువుల బాబుని తన లఘు కథలు వజ్రాల వాన కి తెలుగు భాషలో సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కారం 2023తో సత్కరించారు.
3. జానీ తక్కెడశిలను తన దేవర కోటిషు పుస్తకానికి తెలుగుభాషలో సాహిత్య అకాడమీ యువ పురస్కారం 2023తో సత్కరించారు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరికానివి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**113.ఈ క్రింది వాటిలో తప్పు ప్రకటనలను గుర్తించండి.**

1. మాన్ సింగ్ ఆసియా మారథాన్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారతీయుడు
2. ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ఎఫ్ఐహెచ్ పురుషుల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.
3. భారత మహిళా హాకీ కెప్టెన్ సుశీల చాను ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) హాకీ స్టార్ అవార్డ్స్ 2023లో బెస్ట్ గోల్ కీపర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకుంది.
4. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) అవార్డులు 2023లో సుభ్‌మన్ గిల్ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.

1. 1 మరియు 3 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 3 మరియు 4 మాత్రమే
4. 1 మరియు 4 మాత్రమే

**114.భారతదేశంలోని మొట్టమొదటి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతంలో ఉంది?**

1. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం
2. కర్నూలు జిల్లా అస్పరి మండలం
3. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం
4. కర్నూలు జిల్లా రుద్రవరం మండలం

**115.శాంతి, నిరాయుధీకరణ మరియు అభివృద్ధి కోసం కృషి చేసిన వారికి ఇచ్చే ఇందిరాగాంధీ బహుమతి 2023 గురించి క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. డేనియల్ బారెన్ బోయిమ్‌ను శ్రీలంక యొక్క ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడానికి మరియు శ్రీలంక అభివృద్ధిలో ఆయన చేసిన కృషికి గాను ఇందిరాగాంధీ బహుమతి 2023 విజేతగా ప్రకటించారు.
2. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి అహింసా పరిష్కారం కోసం చేసిన కృషికి గాను అలీ అబు అవ్వాద్‌ను ఇందిరాగాంధీ బహుమతి 2023 విజేతగా ప్రకటించారు.
3. శాంతి, నిరాయుధీకరణ మరియు అభివృద్ధి కోసం కృషి చేసిన వారికి ఇచ్చే ఇందిరాగాంధీ బహుమతి 2023 అంతర్జాతీయ జ్యూరికి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆర్.ఎం. లోధా అధ్యక్షత వహించడం జరిగింది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి తప్పు?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవేవీ కావు.

**116.అమెరికాలో 221 సంవత్సరాల తర్వాత 2024వ సంవత్సరంలో ఈ క్రింది వాటిలో ఏ అరుదైన సహజ దృగ్విషయం జరుగబోతోంది?**

1. ఫైర్ టోర్నడోస్
2. గ్లో వార్మ్ కేవ్స్
3. న్యూయార్క్ యొక్క మంచు అగ్నిపర్వతం
4. డబుల్ సికాడా ఎక్స్‌ప్లోజన్


**117.స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్స్ 2023కి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏవి తప్పుగా జత చేయబడినవి?**

1. ఉత్తమ సఫాయిమిత్ర సురక్షిత్ పట్టణం – ప్రయాగ్‌రాజ్
2. క్లీనెస్ట్ గంగా పట్టణం ర్యాంక్ 2 – వారణాసి
3. పరిశుభ్రమైన కంటోన్మెంట్ బోర్డు – మోవ్ కంటోన్మెంట్ బోర్డు
4. ఆల్ ఇండియా క్లీనెస్ట్ సిటీర్యాంక్ 3 – నవీ ముంబై

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 3 మరియు 4 మాత్రమే
4. 1 మరియు 4 మాత్రమే

**118.ఈ క్రింది వాటిలో ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2024కు సంబంధించిన ప్రకటనలను పరిగణించండి.**

1. కంప్యూటర్ స్కిల్స్‌తో కూడిన ప్రతిభావంతుల అత్యధికంగా అందుబాటులో ఉన్న మొదటి మూడు రాష్ట్రాల్లో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ మరియు కేరళ ఉన్నాయి.
2. మగ మరియు స్త్రీ ఉపాధి యోగ్యమైన ప్రతిభావంతుల పని చేయడానికి అత్యంత ఇష్టపడే



రాష్ట్రం కర్ణాటక.
3. తెలంగాణలో 18 నుండి 21 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న ఉపాధి యోగ్యమైన ప్రతిభావంతులు అత్యధికంగా ఉన్నారు.
4. అత్యధిక ఉపాధి యోగ్యమైన ప్రతిభావనరులను కలిగి ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1,2 మరియు 4 మాత్రమే
2. 2,3 మరియు 4 మాత్రమే
3. 1,3మరియు 4 మాత్రమే
4. పైవన్నీ

**119.ఈ క్రింది వాటిలో కొత్తగా ఎన్నుకోబడిన ఆ దేశ అధ్యక్షుడికి సంబంధించి సరికాని జతలను గుర్తించండి.**

1. ఫెర్నాండో పెరెజ్ మోలినా – గ్వాటెమాల
2. అబ్దెల్ ఫట్టా ఎల్-సిసి – ఈజిప్టు
3. ఫెలిక్స్ షిసెకెడి – డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో
4. సియోర్రా లియోన్ – లైబీరియా

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. 1 మరియు 4 మాత్రమే

**120.స్వలింగ వివాహాన్ని అధికారికంగా నమోదు చేసిన మొదటి దక్షిణాసియా దేశం ఏది?**

1. భారతదేశం
2. నేపాల్
3. మాల్దీవులు
4. భూటాన్

మెంటల్ ఎబిలిటీ

**121.ఈ క్రింది ఏర్పాటును జాగ్రత్తగా అధ్యయనం చేయండి :**

DE*9E$P#6+U0$H1A2D&#AS2~A3DS9ALM#

పై అమరిక ఆధారంగా క్రింది క్రమంలోని ప్రశ్నార్థక గుర్తు (?) స్థానంలో ఏమి ఉండాలి?

DE* 9$P 60$ A#A ?

1. A9A
2. AAL
3. AS9
4. ALA

**122.రాజేష్ వర్ణమాలలోని అక్షరాలను a=1, b=2, c=3 మొదలైన సంఖ్యలుగా కోడ్ చేసాడు. అపుడు pneumonoultramicroscopicsilicovolcanoconiosis అనే పదంలోని అన్ని అక్షరాలను జోడించడం (ఆ అక్షరానికి ఇచ్చిన కోడ్ ప్రకారం) ద్వారా రాజేష్ పొందిన విలువ ఎంత?**

1. 524
2. 536
3. 548
4. 560

**ప్రశ్న సంఖ్య 123 నుండి 125 వరకు సూచనలు :**

ఇచ్చిన సమాచారాన్ని అధ్యయనం చేసి మరియు ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి :

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర'లో భాగంగా వైఎస్ఆర్ కడప జట్టు విశాఖపట్నం జట్టుతో క్రికెట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రతి జట్టులోని ఆటగాళ్ళ సంఖ్య తప్పనిసరిగా 5 మాత్రమే ఉండాలి. క్రింది ఇవ్వబడిన ఎనిమిది మంది ఆటగాళ్లలో రెండు జట్లూ 5 మంది ఆటగాళ్ళను ఎంచుకోవాలి. ఈ క్రింది పట్టికలో ఎనిమిది మంది ఆటగాళ్ళు, జట్టులో వారి పాత్ర మరియు ఒక మ్యాచ్ ఆడినందుకు చెల్లించాల్సిన డబ్బు గురించి సమాచారం ఉంది.**

| ఆటగాడు పాత్ర | ఒక మ్యాచ్ ఆడినందుకు చెల్లించాల్సిన డబ్బు |
|---|---|
| ఎ. బ్యాట్స్‌మాన్ | రూ. 5,000 |
| బి. బ్యాట్స్‌మాన్ | రూ. 5,500 |
| సి. బ్యాట్స్‌మాన్ / పార్ట్ టైమ్ వికెట్‌కీపర్ | రూ. 6,500 |
| డి. స్పెషలిస్ట్ వికెట్ కీపర్ | రూ. 5,500 |
| ఇ. బౌలర్ (స్పిన్) | రూ. 5,000 |
| ఎఫ్. బౌలర్ (ఫాస్ట్) | రూ. 6,000 |
| జి. బౌలర్ (స్పిన్) | రూ. 5,500 |
| హెచ్. బౌలర్ (ఫాస్ట్) | రూ. 5,500 |

**షరతులు :**

1. బి మరియు సి లను కలిపి ఎంపిక చేయడం సాధ్యం కాదు.
2. జట్టులో వికెట్ కీపర్ తప్పనిసరిగా ఉండాలి.
3. ఇ మరియు జిలను కలిపి ఎంపిక చేయడం సాధ్యం కాదు.
4. ఇ,ఎఫ్, జి మరియు హెచ్‌లలో ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఎంపిక చేయబడతారు.
5. ఎ ఎంపిక చేయబడితే హెచ్‌ని తప్పనిసరిగా ఎంపిక చేసుకోవాలి.
6. జట్టులో కనీసం ఇద్దరు బ్యాట్స్‌మాన్ మరియు ఇద్దరు బౌలర్లు ఉండాలి.
7. సిని బ్యాట్స్‌మాన్ మరియు వికెట్ కీపర్‌గా పరిగణించాలి.

**123.వైఎస్ఆర్ కడప జట్టు ఒక ఫాస్ట్ బౌలర్ మరియు ఒక స్పిన్నర్‌తో జట్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది మరియు జట్టును ఏర్పాటు చేయడానికి కేవలం రూ. 26,500 బడ్జెట్ మాత్రమే ఉంది. అపుడు అన్ని షరతులను సంతృప్తిపరిచిన యెడల ఈ క్రింది వారిలో ఎవరు ఆ బృందంలో సభ్యుడు కాదు?**

1. ఎ
2. ఇ
3. హెచ్
4. జి

**124.స్పిన్ బౌలింగ్‌కు స్టేడియం అనుకూలమని తెలిసి వైఎస్ఆర్ కడప టీమ్ సి మరియు జిని తప్పకుండా ఎంపిక చేయాలని నిర్ణయించింది. అపుడు అన్ని షరతులను వర్తింపజేసి ఎంపిక చేసిన ఆటగాళ్ళకు జట్టు ఖర్చు చేసిన మొత్తం ఎంత?**

1. రూ. 27,000
2. రూ. 27,500
3. రూ. 28,000
4. రూ. 28,500

**125.స్టేడియం ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉందని తెలిసి వైఎస్ఆర్ కడప జట్టు ఇద్దరు ఫాస్ట్ బౌలర్లతో జట్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అపుడు అన్ని షరతులను సంతృప్తపరచి జట్టును ఏర్పాటు చేయడానికి ఖర్చు చేయగల తక్కువ మొత్తం ఎంత?**

1. రూ. 26,500
2. రూ. 27,000
3. 27,500
4. రూ. 28,000

126.ఈ క్రింది సూచనలను చదవండి.

A$D అంటే A అనేది D కి ఉత్తరాన ఉంది.
A&D అంటే A అనేది D కి తూర్పున ఉంది.
A*D అంటే D అనేది A కి పశ్చిమాన ఉంది.
A%D అంటే D అనేది A కి దక్షిణాన ఉంది.
A@DR అంటే A ఖచ్చితంగా DR యొక్క సమాంతర రేఖ మధ్యలో ఉంటుంది.
A!DR అంటే A ఖచ్చితంగా DR యొక్క నిలువు రేఖ మధ్యలో ఉంటుంది.
A6m$D అంటే A అనేది D కి ఉత్తరంగా 6 మీటర్లు దూరంలో ఉంది. అని అర్థం చేసుకోవాలి.

ఈ క్రింది వ్యక్తీకరణలో మరియు మధ్య అతి తక్కువ దూరాన్ని కనుగొనండి.

B12m$S5m*R3m&J6m%K!JT

1. 4 13 మీ
2. 10.23 మీ
3. 2 13మీ
4. 3 13 మీ

**127.రమణ ఫిబ్రవరి 29, 2016న జన్మించాడు. అది సోమవారం. అతను 2099 వరకు జీవించి ఉంటే, అతను సోమవారం రోజు అన్ని పుట్టినరోజులు జరుపుకుంటాడు?**

1. 2
2. 7
3. 4
4. 3

128.రోహిత్ మరియు లలిత్ వేగం గంటకు 30 కి.మీ. మరియు 40 కి.మీ./గం. ప్రారంభంలో లలిత్ X స్థానంలో మరియు రోహిత్ Y స్థానంలో ఉన్నారు. X మరియు Y మధ్య దూరం 650 కి.మీ. ఒకరినొకరు కలవడానికి లలిత్ కంటే 3 గంటల ముందుగానే రోహిత్ తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. X మరియు Y మధ్య ఉన్న Z స్థలంలో వారిద్దరూ ఒకరినొకరు కలుసుకుంటే Y మరియు Z మధ్య దూరం P అయితే, అపుడు P÷2 విలువ ఎంత?

1. 330
2. 125
3. 220
4. 165

**129.ఒక నిర్దిష్ట కోడ్‌భాషలో CONSERVE ని BDNPMORTDFQSUWDF అని వ్రాస్తారు. అదే కోడ్‌భాషలో NUMEROUS ఎలా వ్రాయబడుతుంది?**

1. MOTVLNEFQSNPTVRT
2. MOTVLNFFQSOPTVRT
3. MOTVLNDFQSNTVRT
4. MOTVLKDFQSNPTVRT

130.R మరియు S ఇద్దరు స్నేహితులు. R USA లో మరియు S భారతదేశంలో నివసిస్తున్నారు. ఒకరోజు R, Sని USA లో ఇపుడు టైం T గంటలు మరి ఇండియాలో ఇపుడు టైం ఎంత? అని అడగ్గా, భారతదేశం USA కంటే 9గంటల 30 నిమిషాల ముందుంది, అని S సమాధానం ఇచ్చాడు. USAలో ఉదయం 4:15 అయితే, ఇప్పటి నుండి 18 గంటల తర్వాత భారతదేశంలో సమయం ఎంత?

1. మధ్యాహ్నం 1:45
2. సాయంత్రం 7:45
3. మరుసటి ఉదయం 1:45
4. మరుసటి ఉదయం 7:45

మిగతాది9లో..

## APPSC Recent Question Paper, Group-II

# GENERAL STUDIES

**131.** జనవరి నెలలో చైతన్య భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు M/s. స్వామినాథన్ ఫారమ్‌ను సందర్శించారు. అక్కడ వారు కుందేళ్ళు మరియు పావురాలను చూసారు. ఒక విద్యార్థి అక్కడున్న కుందేళ్ళు మరియు పావురాల తలలు, కాళ్ళు లెక్కించడం ప్రారంభించాడు. తలలు లెక్కిస్తే **340** తలలు, కాళ్ళు లెక్కపెడితే **1060** కాళ్ళు ఉన్నాయని గుర్తించాడు. అతను **3** పావురాలు (అక్కడ ఉన్న మొత్తం పావురాల్లో) చనిపోయాయని కూడా గమనించాడు. అపుడు ఆ ఫారమ్‌లో ఎన్ని సజీవ పావురాలు ఉన్నాయి?

1. 177  2. 167
3. 157  4. 147

**132.** రాము మరియు అతని కుమారుడు జగదీష్‌ల ప్రస్తుత వయస్సుల మొత్తం **60** సంవత్సరాలు. ఆరేళ్ళ క్రితం రాము వయస్సు జగదీష్ వయసు కంటే ఐదు రెట్లు ఎక్కువ. **6** సంవత్సరాల తర్వాత జగదీష్ వయస్సు ఎంత ఉంటుంది?

1. 12 సంవత్సరాలు  2. 14 సంవత్సరాలు
3. 16 సంవత్సరాలు  4. 20 సంవత్సరాలు

**133.** 2X4X6X8X10X12X14X16X18=18579XYZ0 అయితే X+Y+Z విలువ ఎంత?

1. 12  2. 13
3. 14  4. 15

ప్రశ్న సంఖ్య **134** మరియు **135**వ ప్రశ్నలకు సూచనలు ఈ క్రింది ఇచ్చిన సమాచారాన్ని అధ్యయనం చేసి మరియు ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

**స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలోని పిడబ్ల్యుడి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్ మరియు స్టాల్స్‌ను ఏర్పాటు చేసింది. రఘు 8 స్టాల్స్‌ను సందర్శించటానికి ఎగ్జిబిషన్‌కు వెళ్ళాడు. స్టాల్-1, స్టాల్-2, స్టాల్-3, స్టాల్-4, స్టాల్-5, స్టాల్-6, స్టాల్-7, స్టాల్-8. కానీ అదే క్రమంలో సందర్శించలేదు. అతను స్టాల్-1 నుండి ప్రారంభించి తూర్పు వైపు 24 మీటర్ల దూరంలో ఉన్న స్టాల్-3 వైపు నడిచాడు. అక్కడ నుండి ఎడమవైపుకు తిరిగి 16 మీ నడిచి స్టాల్-5కి చేరుకున్నాడు. అక్కడ నుండి అతను స్టాల్-1 మరియు స్టాల్-3ని కలిపే రేఖ మధ్యలో ఉన్న మార్గాన్ని దాటి స్టాల్-1కి దక్షిణంగా ఉన్న స్టాల్-2ని సందర్శించడానికి నైరుతి దిశలో 57 మీ. నడిచాడు. స్టాల్-2ను సందర్శించిన తర్వాత తూర్పుదిశలో 40 మీటర్లు నడిచి స్టాల్-7కి చేరుకున్నాడు. అక్కడనుండి అతను స్టాల్-8కి చేరుకోవటానికి ఎడమవైపు 50మీ నడిచి, ఆపై స్టాల్-4కి చేరుకోవటానికి కుడివైపు 16 మీ నడిచాడు మరియు చివరి స్టాల్‌కు చేరుకోవటానికి అక్కడ నుండి కుడివైపు 35 మీ నడిచాడు.**

**134.** స్టాల్-3 మరియు స్టాల్-6 మధ్య అతి తక్కువ దూరం ఎంత?

1. $6\sqrt{87}$ మీ.  2. $4\sqrt{89}$ మీ
3. $4\sqrt{77}$ మీ.  4. $8\sqrt{24}$ మీ.

**135.** స్టాల్-2కి సంబంధించి స్టాల్-1 ఏ దిశలో ఉంది? మరియు వాటి మధ్య అతి తక్కువ దూరం ఎంత?

1. ఈశాన్యం $7\sqrt{10}$మీ.
2. వాయువ్యం $7\sqrt{10}$మీ
3. ఉత్తరం 35 మీ
4. ఉత్తరం 39 మీ.

**136.** AB x DED = AB BA
AB x DEDED = AB AB AB,
ABC x DEED = ABC ABC మరియు
DED + DEDED+DEED = DDFEG
A,B,C,D,E,F , G వేర్వేరు అంకెలు అయితే FxG విలువ ఎంత?

1. 2  2. 4
3. 6  4. 8

**137.** సునీత డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు మరియు నెలవారీ జీతం రూ. **74,000.** ఆమె దానిని మూడు పద్దులో ఖర్చు చేస్తుంది. వ్యక్తిగత మరియు కుటుంబఖర్చులు (పి),వైద్యం (ఎమ్), ఛారిటీ (సి) మరియు మిగిలిన మొత్తం ఆమె పొదుపు. పి ఆమె జీతంలో **70%,** ఎమ్ యొక్క ఖర్చు పిలో **20%** మరియు సి యొక్క ఖర్చు ఎమ్‌లో **15%.** ఆమె జీతం పెంపు పొందినపుడు ఆమె జీతం గతం కంటే **60%** పెరిగింది. ఆమె పి యొక్క ఖర్చు అదే శాతానికి కొనసాగించింది. కానీ ఎమ్ యొక్క ఖర్చు పిలో **25%** మరియు సి యొక్క ఖర్చు ఎమ్ లో **20%** అయింది. రెండు పొదుపుల మధ్య వ్యత్యాసం ఎంత?

1. రూ. 284  2. రూ. 370
3. రూ. 424  4. రూ. 474


**138.** విజయ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సంవత్సరానికి **15%** చొప్పున రూ. **8,192** పెట్టుబడి పెట్టాడు. ప్రతి **5** మాసాలకు వడ్డీ కలిపే పద్ధతిలో **1 1/4** సంవత్సరాల పాటు విజయ్ పెట్టిన పెట్టుబడికి చక్రవడ్డీ ఎంత?

1. రూ. 1,740  2. రూ.1,735
3. రూ. 1,640  4. రూ. 1,634

**139.** కొన్ని సమీకరణాలు నిర్దిష్ట నియమం ఆధారంగా పరిష్కరించబడతాయి. అదే నియమాన్ని అనుసరించి ప్రశ్నార్ధక (?) స్థానంలోని సంఖ్యను కనుగొనండి.
2[4]3=14, 4[6]5=32, 5[7]6=44, 6[8]7=?

1. 50  2. 54
3. 58  4. 60

**140.** ఈ క్రింది ఇచ్చిన బొమ్మలోని ? మరియు ! స్థానంలో ఉండాల్సిన అక్షరాలను అరుణ్ కనుగొన్నాడు మరియు ఇచ్చిన ఆ నాలుగు అక్షరాలను కలపడం మరియు అమర్చడం ద్వారా అతను ఒకదేశం యొక్క పేరును గుర్తించాడు. ఆ దేశం యొక్క రాజధాని ఏది?




1. క్విటో  2. లా పాజ్
3. లిమా  4. జార్జ్‌టౌన్

**141.** ఏ సంఖ్య అయితే **9** ద్వారా భాగించబడుతుందో లేదా ఆ సంఖ్యలో అంకెల మొత్తం **9** అవుతుందో లేదా **9** ఆ సంఖ్యలో ఒక అంకె అయితే అటువంటి సంఖ్యలు **9** తో అనుసంధానించబడినవి మరియు మిగిలిన సంఖ్యలు అన్ని **9**తో అనుసంధానించబడినవి కావు అని శివ నిర్వచించాడు. అతని నిర్వచనం ప్రకారం **1** నుండి **90 (1** మరియు **90** రెండూ కలుపుకొని) వరకు **9**తో అనుసంధానించబడని పూర్ణాంకాల సంఖ్య ఎంత?

1. 45  2. 63
3. 72  4. 81

## టీఎస్ ఐసెట్-2024 నోటిఫికేషన్

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న టీఎస్ఐసెట్- 2024 నోటిఫికేషన్ విడుదలైంది. కాకతీయ యూనివర్సిటీ వైఎస్ ఛాన్సలర్, టీఎస్ ఐసెట్-24 చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఈ నెల 7వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.550, ఇతరులు రూ.750 రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.250 అపరాధ రుసుముతో మే 17 వరకు, రూ.500 అపరాధ రుసుముతో మే 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది.

దరఖాస్తులో ఏమైనా తప్పులు, పొరపాట్లు ఉంటే అభ్యర్థులు మే 17వ తేదీ నుంచి 20 తేదీ మధ్య మార్పులు చేసుకోవచ్చు. మే 28వ తేదీ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జూన్ 4వ తేదీన 2 సెషన్లు, 5వ తేదీన ఒక సెషన్‌లో నిర్వహిస్తారు. జూన్ 15న ప్రాథమిక కీ, జూన్ 16 నుంచి 19 మధ్య అభ్యంతరాల స్వీకరణ, జూన్ 28వ తేదీన ఫైనల్ కీ, ఫలితాలను జూన్ 28వ తేదీన విడుదల చేయనున్నారు.


**142.** ఈ క్రింది సూచనలను చదవండి.
A3B అనగా A అంటే B యొక్క తల్లి.
A11B అనగా Aఅంటే B యొక్క సోదరుడు
A9B అనగా Aఅంటే B యొక్క తండ్రి
A12B అనగా A అంటే B యొక్క సోదరి.
P అనువాడు Q యొక్క మేనమామగా క్రింది వ్యక్తీకరణలలో ఏది చూపుతుంది?

1. Q11N3M12P  2. P3S12N11Q
3. P11M3N12Q  4. Q11S9P

**143.** ఈ క్రింది వరుసలో తప్పుగా ఉన్న సంఖ్యను గుర్తించండి.
2,4,7,11.5, 28.375, 42.5625


1. 11.5  2. 7
3. 28.375  4. 42.5625

**144.** ఈ క్రింది చిత్రంలో త్రిభుజాలు మరియు చతురస్రాలు సంఖ్యను కనుగొనండి




1. 21 త్రిభుజాలు మరియు 8 చతురస్రాలు
2. 20 త్రిభుజాలు మరియు 8 చతురస్రాలు
3. 22 త్రిభుజాలు మరియు 7 చతురస్రాలు
4. 21 త్రిభుజాలు మరియు 7 చతురస్రాలు

**145.** ఈ దిగువున ఒక ప్రశ్న చిత్రం మరియు నాలుగు సమాధానాల చిత్రాలను **1, 2,3** మరియు **4** కలిగి ఉన్నది.




ప్రశ్న చిత్రంలో పొందుపరచిన సరైన జవాబు చిత్రంను ఎంచుకోండి.

**146.** ఈ దిగువ ప్రశ్నలోని నాలుగు ప్రత్యామ్నాయాలు **(1) (2) (3)** మరియు **(4)**లో ఇచ్చిన చిత్రం యొక్క సరైన ప్రతిబింబాన్ని ఎంచుకోండి. అద్దం ఏబి లైన్ ద్వారా సూచించబడుతుంది.




**147.** ప్రియాంక **20** ప్లేట్లు మరియు **12** టీ కప్పులను తెచ్చింది. ఆమె ఒక్కో ప్లేట్‌ధర సి.పి. (కొనుగోలు ధర) కంటే **15%** ఎక్కువ మరియు ఒక్కో టీ కప్పు ధర సి.పి. (కొనుగోలు ధర) కంటే రూ.**20** ఎక్కువగా ప్రకటించింది. ఆమె **75%** ప్లేట్లు మరియు **8** టీ కప్పులను విక్రయించి రూ. **385** లాభాన్ని ఆర్జించింది. ఒక టీ కప్పు ధర ఒక ప్లేట్ ఖరీదులో **60%** మాత్రమే. అయితే విక్రయించని వస్తువులపై ఆమెకు ఎలాంటి రాబడి రాకపోతే, ఆమె మొత్తం లాభం లేదా నష్టం ఎంత?

1. రూ. 210 నష్టం
2. రూ. 250 నష్టం  3. రూ. 355 నష్టం
4. రూ. 475 నష్టం.

**148.** మహేష్ మరియు కృష్ణ ఒక పని చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఇద్దరు కలిసి పనిచేసిన దానికంటే మహేష్ ఒక్కడే పని చేయడానికి **8** గంటలు ఎక్కువ పడుతుంది. కృష్ణ ఒంటరిగా పని చేస్తే, ఇద్దరూ కలిసి పనిచేసిన దానికంటే పనిని పూర్తి చేయడానికి అతనికి **4 1/2** గంటలు ఎక్కువ కావాలి. ఇద్దరూ కలిసి పని చేయడానికి ఎంత సమయం తీసుకుంటారు?

1. 7.4 గంటలు  2. 5 గంటలు
3. 5.3 గంటలు  4. 6 గంటలు.

**149.** ప్రకటన : ఇద్దరు పారిశ్రామికవేత్తలు, శ్యామ్ మరియు మనోజ్ ఇద్దరికీ పక్కపక్కనే ఒకదానిని ఆనుకొని మరొకటి పరిశ్రమలు ఉన్నాయి. వారు తమ పరిశ్రమల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్నారు మరియు ఇద్దరూ ఒకే ఉత్పత్తిని తయారు చేస్తారు. ఇద్దరూ సమాన సమయాన్ని వెచ్చిస్తారు, ఒకే పదార్థాలను ఉపయోగిస్తారు మరియు సమానంగా కష్టపడి పని చేస్తారు. విక్రయాల కాలంలో మనోజ్ ఉత్పత్తితో పోల్చితే, శ్యామ్ మెరుగైన ఉత్పత్తి విక్రయాలను కలిగి ఉన్నాడు.
నిర్ధారణ **1** : మనోజ్ ఉపయోగించిన మెటీరియల్ నాణ్యత బాగా లేదు.
నిర్ధారణ **2** : పవర్ కట్‌లు మనోజ్ ఉత్పత్తి నాణ్యతను నాశనం చేసాయి.

1. 1 మాత్రమే అనుసరిస్తుంది.
2. 2 మాత్రమే అనుసరిస్తుంది
3. 1 మరియు 2లు రెండూ అనుసరిస్తాయి
4. 1 లేదా 2లు అనుసరించవు.

**150.** ప్రకటన : నగరంలో పర్యావరణ కాలుష్యం స్థాయిని తగ్గించేందుకు నగర పరిధిలో ఉన్న అన్ని కర్మాగారాలను నగరం బయటకి తరలించాలని పౌర అధికార యంత్రాంగం నిర్ణయించింది.
ఊహ 1 :
ఈ కర్మాగారాలను నగర సరిహద్దుల వెలుపలికి తరలించిన తర్వాత భవిష్యత్తులో నగరంలో కాలుష్యస్థాయి తగ్గవచ్చు.
ఊహ 2 :
ఈ కర్మాగారాల కోసం నగర పరిమితి వెలుపల తగినంత భూమి అందుబాటులో ఉంది.
ఊహ 3 :
లాభదాయకంగా ఉండటానికి ఈ కర్మాగారాల్లో చాలావరకు ఇతర చిన్నపట్టణాలకు మారవచ్చు.

1. 1 మాత్రమే అవ్యక్తమైనది
2. 1 మరియు 2 మాత్రమే అవ్యక్తమైనవి
3. 2 మాత్రమే అవ్యక్తమైనది.
4. 2 మరియు 3 మాత్రమే అవ్యక్తమైనవి.

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 112)3 | 113)3 | 114)3 | 115)3 | 116)4 |
| 117)1 | 118)3 | 119)4 | 120)2 | 121)2 |
| 122)4 | 123)4 | 124)3 | 125)3 | 126)1 |
| 127)1 | 128)4 | 129)3 | 130)4 | 131)4 |
| 132)4 | 133)4 | 134)2 | 135)3 | 136)3 |
| 137)2 | 138)4 | 139)3 | 140)3 | 141)3 |
| 142)3 | 143)4 | 144)4 | 145)1 | 146)2 |
| 147)3 | 148)4 | 149)4 | 150)2 | |

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణా జాగ్రఫీ

❍ తెలంగాణ శీతోష్ణస్థితి ఆయనరేఖా రుతుపవన శీతోష్ణస్థితిగా ఉంటుంది.

❍ తెలంగాణ ఉత్తర ప్రాంతంలో ఉప ఆర్ద్ర శీతోష్ణస్థితి నుండి దక్షిణ తెలంగాణలో ఆర్ద్ర శుష్క శీతోష్ణస్థితులు కనిపిస్తున్నాయి.

❍ తెలంగాణ రాష్ట్రం కర్కటరేఖ మరియు భూమధ్య రేఖ మధ్యలో ఉండడం వలన వేసవిలో బాగా వేడిగా శీతాకాలంలో కొంత వెచ్చగా ఉంటుంది.

❍ వాతావరణ శాఖ ఒక సంవత్సరాన్ని నాలుగు భాగాలుగా చేసారు.

**1. నైరుతి ఋతుపవనాల కాలం** – (జూన్ నుండి సెప్టెంబరు వరకు)

❍ జూన్ మొదటి-రెండవ వారంలో నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి నెలాఖరు నాటికి రాష్ట్రమంతా విస్తరిస్తాయి.

❍ ఉత్తర ఈశాన్య తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ వర్షం కురుస్తుంది.

❍ వీటివల్ల పగటి ఉష్ణోగ్రత కొంతవరకు తగ్గుతుంది.

**2. ఈశాన్య ఋతుపవన కాలం** – (అక్టోబరు నుండి డిసెంబరు)

❍ అక్టోబరు నెల వర్షాకాలానికి శీతాకాలానికి మధ్య వారధిలాగా సంధి మాసం అని చెప్పవచ్చు.

❍ నైరుతి ఋతుపవనాల ఆఖరి రోజుల్లో సూర్యరశ్మి, వేడి గాలిలో తేమ అధికంగా ఉండడం వల్ల చెమట ఎక్కువ పడుతుంది.

❍ కాబట్టి దీనిని అక్టోబరు వేడి అంటారు.

❍ ఈ కాలంలో బంగాళాఖాతంలో వాయుగుండాలు ఏర్పడి నవంబర్ నెల్లో వీటివల్ల వర్షాలు కురుస్తాయి.

**3. శీతాకాలం :** (డిసెంబరు నుండి ఫిబ్రవరి వరకు)

❍ ఇది వర్షాలు అసలే కురవని పొడికాలం

❍ ఈ కాలంలో తెలంగాణలో చలి ఎక్కువగా ఉంటుంది.

❍ రాత్రుల్లో మంచు బాగా కురుస్తుంది.

**4. వేసవి కాలం :** (మార్చి నుండి మే వరకు)

❍ మార్చి, ఏప్రిల్, మే అధికంగా ఉష్ణోగ్రతలు ఉండే నెలలు. ఈ కాలంలో సూర్యకిరణాలు నిటారుగా పడి ఎక్కువ వేడిమిని ఇస్తాయి.

❍ అత్యధిక సగటు ఉష్ణోగ్రత రామగుండంలో 34డిగ్రీల నుండి 48 డిగ్రీల వరకు పెరుగుతుంది.

❍ ఈ కాలంలో అప్పుడప్పుడు అధిక ఉష్ణోగ్రతలో ఏర్పడే వాయు సంవహనాల వల్ల కొద్దిగావర్షాలు పడతాయి. మొత్తం మీద తెలంగాణలోని శీతోష్ణస్థితి గతులు ఇక్కడ సంభవించే వాతావరణం కాలుష్యం మూలంగా స్వల్ప మార్పులకు లోనవుతున్నాయి.

❍ తెలంగాణలో అత్యధిక వర్షపాతం శబరి శీలేరు లోయ (140–150 సెం.మీ)

**తెలంగాణలో అత్యల్ప వర్షపాతం :**

1. మహబూబ్‌నగర్ (603.9 మి.మీ.), 2. నల్గొండ, సూర్యపేట (సగటు వర్షపాతం 752.6 మి.మీ.)

❍ తెలంగాణలో అత్యల్ప ఉష్ణోగ్రత : ఆదిలాబాద్‌లోని సీతాగోంది.

❍ తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రత : రామగుండం – 40 డిగ్రీలు

❍ వేసవిలో సంభవించే సంవహన వర్షపాతాన్ని 'అవకాల్ పానీ' అని అంటారు.

❍ 2021 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత – కోహీర్ మండలం (సంగారెడ్డి) 2డిగ్రీల సెంటీగ్రేడ్.

❍ తెలంగాణ రాష్ట్ర భూభాగంలో ఖండాంతర్గత శీతోష్ణస్థితి విస్తరించి ఉందని చెప్పవచ్చు. దీని కారణంగా వార్షిక ఉష్ణోగ్రత వ్యత్యాసాలు మరియు దైనందిక ఉష్ణోగ్రత వ్యత్యాసాలు ఎక్కువగా ఉండడం జరుగుతుంది.

❍ తెలంగాణ శీతోష్ణస్థితి ప్రపంచంలో ఉష్ణమండల సవన్నా శీతోష్ణస్థితిని పోలి ఉంది.

❍ వాల్మీకి రామాయణం ఆధారంగా దేశంలో సంవత్సరాన్ని 6 శీతోష్ణస్థితులుగా విభజించడం జరిగింది.

| ఋతువు | తెలుగు నెలలు | ఆంగ్ల నెలలు |
|---|---|---|
| 1. వసంతఋతువు | చైత్రం – వైశాఖం | మార్చి–ఏప్రిల్ |
| 2. గ్రీష్మ ఋతువు | జ్యేష్ఠం – ఆషాఢం | మే – జూన్ |
| 3. వర్ష ఋతువు | శ్రావణం – భాద్రపదం | జులై – ఆగష్టు |
| 4. శరత్ ఋతువు | ఆశ్వయుజం – కార్తీకం | సెప్టెంబరు – అక్టోబరు |
| 5. హేమంత ఋతువు | మార్గశిరం – పుష్యం | నవంబరు – డిసెంబరు |
| 6. శిశిర ఋతువు | మాఘం – ఫాల్గుణం | జనవరి –ఫిబ్రవరి |

**1. తెలంగాణ రాష్ట్రంలో సంభవించే 80% వర్షపాతం క్రింది వానిలో దేని కారణం వలన సంభవిస్తుంది?**

1. సంవహన వర్షపు జల్లులు
2. నైరుతి ఋతుపవనాలు
3. ఉష్ణమండల చక్రవాతాలు
4. ఈశాన్య ఋతుపవనాలు

**2. తెలంగాణ రాష్ట్ర శీతోష్ణస్థితి క్రింది వానిలో దేనిని పోలి ఉన్నది?**

1. ఉష్ణమండల సవన్నా శీతోష్ణస్థితి
2. ఉష్ణమండల స్టెప్పీ శీతోష్ణస్థితి
3. భూమధ్యరేఖా ప్రాంత శీతోష్ణస్థితి
4. మధ్యధరా శీతోష్ణస్థితి

**3. క్రిందివాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : రాష్ట్ర భూభాగంలో దైనందిక ఉష్ణోగ్రతా వ్యత్యాసాలు విస్తరించి ఉన్నాయి.

కారణం (ఆర్) : తెలంగాణా రాష్ట్ర భూభాగం ఖండాంతర్గత శీతోష్ణస్థితి విస్తరించి ఉన్నది.

1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) నిజమైనవి మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) నిజమైనవి మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు.

**4. రాష్ట్రంలో సంభవించే వర్షపాతం అధికంగా ఏ స్వభావానికి చెందినది?**

1. సంవహన వర్షపాతం 2. చక్రవాత వర్షపాతం
3. పర్వతీయ వర్షపాతం 4. పైవేవీ కావు.

**5. క్రింది వాటిని జతపరుచుము**

1. నైరుతి ఋతుపవనకాలం – ఎ. మార్చి–జూన్
2. ఈశాన్య ఋతుపవనకాలం – బి. జనవరి–ఫిబ్రవరి
3. శీతాకాలం – సి. సెప్టెంబరు – డిసెంబరు
4. వేసవి కాలం – డి. జూన్ – సెప్టెంబరు

1. 1–ఎ,2–బి,3–సి,4–డి
2. 1–సి,2–డి,3–ఎ,4–బి
3. 1–బి,2–డి,3–ఎ,4–సి
4. 1–డి,2–సి,3–బి,4–ఎ

**6. తెలంగాణ రాష్ట్రంలో వేసవి వర్షాలు ఏమని పిలుస్తారు?**

ఎ. తొలకరి జల్లులు బి. మాంగో షవర్స్
3. ముంగారు వర్షాలు 4. చెర్రీ బ్లోసమ్స్

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి మరియు డి

**7. మాన్‌సూన్ అనే పదం ఏ పదం నుండి వచ్చింది?**

1. అరబిక్ 2. మౌసమ్
3. ఇంగ్లీష్ 4. గ్రీకు

**8. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించండి.**


ఎ. తెలంగాణ శీతోష్ణస్థితి ఆయనరేఖ ఋతుపవన శీతోష్ణస్థితిగా పేర్కొనవచ్చు.

బి. ఉత్తర తెలంగాణ ఉప ఆర్ద్ర శీతోష్ణస్థితిగా పేర్కొనవచ్చు.

సి. దక్షిణ తెలంగాణ ఆర్ద్ర శుష్క శీతోష్ణస్థితిగా పేర్కొనవచ్చు.

డి. కోప్పెన్ వర్గీకరణ ప్రకారం రాష్ట్ర శీతోష్ణస్థితిని ఎ.డబ్ల్యు రకానికి చెందినదిగా పేర్కొనవచ్చు.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి



## తెలంగాణా శీతోష్ణస్థితి

**9. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) : తెలంగాణ రాష్ట్రంలో వేసవిలో బాగా వేడిగా శీతాకాలంలో కొంత వెచ్చగా ఉంటుంది.

కారణం (ఆర్) : తెలంగాణ రాష్ట్రం కర్కటకరేఖ మరియు భూమధ్యరేఖ మధ్యలో ఉన్నది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**10. క్రింది వాటిని జతపరుచుము.**

1. మాఘం, ఫాల్గుణం – ఎ. జులై–ఆగష్టు
2. మార్గశిరం, పుష్యం – బి. సెప్టెంబరు – అక్టోబరు
3. ఆశ్వయుజం, కార్తీకం – సి. నవంబరు – డిసెంబరు
4. శ్రావణం, భాద్రపదం – డి. జనవరి – ఫిబ్రవరి

1. 1–ఎ,2–బి,3–సి,4–డి
2. 1–బి,2–డి,3–సి,4–ఎ
3. 1–డి,2–సి,3–బి,4–ఎ
4. 1–సి,2–డి,3–బి,4–ఎ

**11. క్రింది వానిలో సరికాని దానిని ఎంచుకొనుము**

1. తెలంగాణ రాష్ట్రంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత కోహీర్ మండలం సంగారెడ్డి.
2. తెలంగాణ శీతాకాలంలో వడగాల్పులు వీస్తాయి.
3. ఆదిలాబాద్‌లోని సీతాగోంది గ్రామంలో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు అవుతాయి.
4. శీతాకాలంలో నల్గొండ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి.

**12. తెలంగాణ వాతావరణ పరిశోధన కేంద్రం ఎక్కడ కలదు.**

1. కరీంనగర్ 2. వరంగల్
3. మహబూబ్‌నగర్ 4. హైదరాబాద్

**13. క్రింది వానిలో సరైన దానిని గుర్తించుము.**

ఎ. తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రత రామగుండం

బి. వేసవికాలంలో సూర్యకిరణాలు నిటారుగా పడి ఎక్కువ వేడిని ఇస్తాయి.

సి. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే నెల మే

డి. వేసవి కాలంలో సంవహన వర్షపు జల్లులు సంభవిస్తాయి.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**14. క్రింది వానిని జతపరుచుము.**

1. గ్రీష్మ ఋతువు – ఎ. జేష్ఠం, ఆషాడం
2. శరత్ ఋతువు – బి. ఆశ్వయుజం, కార్తీకం
3. హేమంత ఋతువు – సి. మార్గశిరం, పుష్యం
4. శిశిర ఋతువు – డి. మాఘం, ఫాల్గుణం

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
4. 1–సి,2–డి,3–బి,4–ఎ

**15. శీతోష్ణస్థితి ఎంత కాలానికి (సం.లకు) తెలియజేస్తుంది?**

1. 25 సం.లు నుండి 30 సం.లకు
2. 30 సం.లు నుండి 35 సం.లకు
3. 30 సం.లు 4. 35 సం.లు.

**16. క్రింది వానిని వరుసక్రమంలో అమర్చండి.**

1. మిచౌంగ్, మోచా, బిఫోర్ జాయ్, మాండుస్
2. మాండుస్, మోచా, బిఫోర్ జాయ్, మిచౌంగ్
3. మోచా, మాండుస్, బిఫోర్ జాయ్, మిచౌంగ్
4. మాండుస్, బిఫోర్ జాయ్, మోచా, మిచౌంగ్.

**17. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. తెలంగాణలో అత్యధిక వర్షపాతం – శబరిలోయ

బి. తెలంగాణలో అత్యల్ప వర్షపాతం – నల్గొండ, గద్వాల్

సి. ఈశాన్య ఋతుపవనాల వలన అధికంగా వర్షపాతం పొందే జిల్లాలు – నాగర్ కర్నూల్, నల్గొండ, భద్రాద్రి

డి. వేసవికాలంలో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతాయి.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**18. తెలంగాణలో వేసవికాలంలో ఏ రకమైన వర్షపు జల్లులు సంభవిస్తాయి?**

1. సంవహన 2. పర్వతీయ
3. చక్రవాత 4. పైవేవీ కావు.

**19. తెలంగాణ రాష్ట్ర భూభాగంతో పోలిస్తే వేసవిలో ఉత్తర భారతదేశ భూభాగంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటానికి గల కారణాలు**

ఎ. సముద్ర మట్టానికి తక్కువ ఎత్తులో ఉండడం

బి. ఖండాంతర్గత ప్రాంతంలో ఉండడం

సి. సమతల మైదానం ప్రాంతం కావడం

1. ఎ మరియు బి 2. ఎ మరియు సి
3. ఎ,బి మరియు సి 4. బి మరియు సి

**20. ఇప్పటివరకు భూమిపై అత్యధిక ఉష్ణోగ్రత నమోదయిన సంవత్సరం?**

1. 2014 2. 2015 3. 2016 4. 2017

**జవాబులు :**

1)2, 2)1, 3)3, 4)3, 5)4, 6)3, 7)2, 8)4, 9)1, 10)3, 11)2, 12)4, 13)4, 14)1, 15)3, 16)2, 17)4, 18)1, 19)3, 20)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

# పారిశ్రామిక రంగం

**పారిశ్రామిక రంగం**

- బలమైన పారిశ్రామిక రంగం కలిగిన దేశాలు మరింత అభివృద్ధిని సాధించబడతాయి. ఫలితంగా అధిక జాతీయాదాయం, జీవన ప్రమాణాలను కలిగి ఉంటాయి. పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయ ఎగుమతులపై ఆధారపడడాన్ని తగ్గిస్తుంది.
- 17వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం ప్రపంచ దేశాలకు విస్తరించబడినది. ఫలితంగా వ్యవసాయ, సేవా రంగాల్లో చాలా దేశాలు ఎంతో పురోభివృద్ధిని సాధించాయి.
- 1854లో బాంబేలో మొదటి ఆవిరితో నడిచే పత్తిమిల్లును ప్రారంభించడం ద్వారా పారిశ్రామిక విప్లవం భారతదేశంలోనికి ప్రవేశించింది.
- ఆధునిక మార్కెట్, రవాణా సౌకర్యాలు, ఖనిజాల లభ్యత, పెట్టుబడులు, విద్యుత్ సౌకర్యం, శ్రమ లభ్యత మొదలైనవి పరిశ్రమల స్థాపనకు దోహదపడే అంశాలు.

**భారతీయ పరిశ్రమలు - నిర్మాణం :**

1. **మూలధన పరిమాణం ఆధారంగా పరిశ్రమల వర్గీకరణ :**

   **ఎ. భారీ పరిశ్రమలు :-** ఈ పరిశ్రమలలో పెట్టుబడి రూ. 10కోట్లకు పైగా, 100 కోట్లలోపు ఉండి, భారీ యంత్రాలతో నడపబడతాయి.

   **బి. మధ్యతరహా పరిశ్రమలు :-** టర్నోవర్ రూ. 250 కోట్లకంటే తక్కువగా ఉండి ప్లాంటు యంత్రాలలో రూ. 50కోట్ల వరకు పెట్టుబడులతో నడిచే పరిశ్రమలను మధ్యతరహా పరిశ్రమలుగా పరిగణిస్తారు.

   **సి. చిన్నతరహా పరిశ్రమలు :-** రూ. 50కోట్లలోపు టర్నోవర్‌తో మరియు రూ.10కోట్ల వరకు ప్లాంట్ యంత్రాలలో పెట్టుబడి ఉన్న పరిశ్రమలను చిన్న పరిశ్రమలు అంటారు.

   **డి. సూక్ష్మ పరిశ్రమలు :-** ప్లాంటు యంత్రాలలో రూ. 1కోటి వరకు పెట్టుబడులు మరియు రూ 5 కోట్లలోపు టర్నోవర్‌తో నడిచే పరిశ్రమలను సూక్ష్మ పరిశ్రమలు అంటారు.

   **ఇ. కుటీర పరిశ్రమలు :-** ఫ్యాక్టరీ ఆధారితంగా కాకుండా కుటుంబసభ్యులతో ఉత్పత్తులు మరియు సేవలను సృష్టించే పరిశ్రమలను కుటీర పరిశ్రమలు అంటారు.

   **ఎఫ్. అనుబంధ పరిశ్రమలు :-** పెట్టుబడి ఒక కోటికి మించకుండా భారీ పరిశ్రమలు ఉపయోగించే విడిభాగాలను తయారుచేసే పరిశ్రమలను అనుబంధ పరిశ్రమలు అంటారు.

**యాజమాన్యం ఆధారంగా పరిశ్రమల వర్గీకరణ :-**

1. **ప్రభుత్వరంగ పరిశ్రమలు :-** ఇవి ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించడే పరిశ్రమలు. ఉదా. ఎయిర్ ఇండియా లిమిటెడ్, హెచ్‌సిఎల్, బిహెచ్‌ఇఎల్, బిఎస్‌ఎన్‌ఎల్, కోల్ ఇండియా లిమిటెడ్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
2. **ప్రైవేటురంగ సంస్థలు :-** ఇవి ప్రయివేటు వ్యక్తులు లేదా సంస్థల యాజమాన్యంలో నిర్వహించే సంస్థలు. ఉదా. :- రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఐటిసి లిమిటెడ్, హిందుస్తాన్ లివర్ లిమిటెడ్, ఐసిఐసిఐ.
3. **ఉమ్మడిరంగ సంస్థలు (భాగస్వామ్య సంస్థలు) :-** ప్రభుత్వ, ప్రయివేటు వ్యవస్థాపకుల భాగస్వామ్యంతో నిర్వహించబడతాయి. ఉదా. :- కొచ్చిన్ రిఫైనరీస్ లిమిటెడ్, గోవా కార్బన్ లిమిటెడ్, బిపిసిఎల్ మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, అలైడ్ కెమికల్స్ లిమిటెడ్ మొదలైనవి.
4. **సహకారరంగ పరిశ్రమలు :-** సహకారరంగంలోని పరిశ్రమలు చిన్న సమూహంచే నిర్వహించబడతాయి మరియు నియంత్రించబడతాయి. ఉదా.:- చేనేత, ఆహార ప్రాసెసింగ్ మరియు పాల ఉత్పత్తులు.
5. **మల్టీనేషనల్ కంపెనీలు :-** ఇవి స్వదేశంలో కాకుండా ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో పనిచేసే కార్పోరేట్ సంస్థలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తాయి కావున వీటిని గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ అని కూడా అంటారు. వీటి కార్యకలాపాలు ప్రపంచవ్యాప్తంగా మాతృసంస్థచే నియంత్రించబడతాయి. ఉదా. :- టిసిఎస్, టెక్ మహీంద్ర, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెర్సిడెస్ బెంజ్ ఇండియా, ఇంటర్‌నేషనల్ బిజినెస్ మెషిన్స్ కార్పోరేషన్ (ఐబిఎమ్), ఆదిత్య బిర్లా గ్రూప్.

**వాడుక పరంగా పరిశ్రమల వర్గీకరణ :-**

1. **ప్రాథమిక పరిశ్రమలు :-** ఇవి మూలధన వస్తువులను ఉత్పత్తి చేస్తాయి. ఉదా.:- భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలు, యంత్ర నిర్మాణ పరిశ్రమలు.
2. **వినియోగ వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలు :-** ఉదాహరణకు తోలు పరిశ్రమలు, ఉప్పు, చక్కెర, కాగితం మొదలైనవి ఈ రంగంలోకి వస్తాయి.



3. **మాధ్యమిక వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలు :-** బొగ్గు, సిమెంట్, ఉక్కు, విద్యుత్, రసాయనాలు ఈ రంగంలోకి వస్తాయి.
4. ముడిపదార్థాల ఆధారంగా పరిశ్రమలను వ్యవసాయ, ఖనిజ, అటవీ, జంతు ఆధారిత పరిశ్రమలుగా విభజిస్తారు.

- పరిశ్రమలను స్థూలంగా ప్రాథమిక పరిశ్రమలు, జెనిటిక్ పరిశ్రమలు, సంగ్రహణ, తయారీ పరిశ్రమలు, నిర్మాణ పరిశ్రమలు మరియు సేవా పరిశ్రమలుగా విభజిస్తారు.

**ప్రాథమిక పరిశ్రమ:** ఇది వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలను కలిగి ఉంటుంది. కావున దీనిని వ్యవసాయ మరియు అనుబంధ రంగం అని కూడా పిలుస్తారు. ఇది వర్యావరణంలోని సహజ వనరులను ఉపయోగించుకుంటుంది. ఉదా. :- వ్యవసాయం, అడవులు, చేపలు, పూలమొక్కల పెంపకం మొదలైనవి.

**జెనెటిక్ పరిశ్రమ:** మొక్కలను పెంచే నర్సరీలు, పశు పోషణ, కోళ్ళ పెంపకం మొదలైనవి ఈ కోవలోకి వస్తాయి.

**సంగ్రహణ పరిశ్రమ:** సాధారణంగా వెలికితీసే పరిశ్రమల ద్వారా లభించే వస్తువులు ముడిపదార్థాల రూపంలో ఉంటాయి. వీటిని వినియోగ వస్తువుల తయారీలో, అంతిమ వస్తువుల ఉత్పత్తిలో వాడుతారు. గనుల పరిశ్రమ, బొగ్గు, ఖనిజాలు, ఆయిల్ పరిశ్రమ, ఇనుప ఖనిజం, కలప, రబ్బరు పరిశ్రమలు మొదలైనవి సంగ్రహణ పరిశ్రమలోకివస్తాయి.

**తయారీ పరిశ్రమ:** యంత్రాలు, శ్రామికశక్తి సహాయంతో ముడిపదార్థాలను ఉపయోగించి అంతిమ వస్తువులుగా మార్చే ప్రక్రియే తయారీ పరిశ్రమ అంటారు. అంతిమ వస్తువులే వినియోగ వస్తువులు కావచ్చు లేదా ఉత్పాదక వస్తువులు కావచ్చు.

ఉదా: వస్త్రపరిశ్రమ, రసాయనాలు, చక్కెర పరిశ్రమ, కాగితపు పరిశ్రమ మొదలైనవి ఈ రంగంలోకి వస్తాయి.

**నిర్మాణపరిశ్రమ:** రోడ్ల నిర్మాణం, ఆనకట్టలు, గృహనిర్మాణం, వంతెనలు, కాలువలు మొదలైనవి ఈ పరిశ్రమ కిందకి వస్తాయి.

**సేవా పరిశ్రమ:** హెూటల్స్, రెస్టారెంట్లు, వినోద పరిశ్రమ, పర్యాటకం మొదలైనవి ఈ విభాగంలోకి వస్తాయి.

**కోర్ ఇండస్ట్రీస్:** విద్యుత్ ఉత్పత్తి, ఇనుము-ఉక్కు, బొగ్గు, ముడి చమురు, సహజవాయువు, పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు, సిమెంట్ ఎరువులు, మొదలైన ఎనిమిది ప్రధాన పరిశ్రమలను కోర్ పరిశ్రమలు అంటారు.

- సాధారణ ఆర్థిక కార్యకలాపాలతోపాటుగా, పారిశ్రామిక కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతూ పారిశ్రామిక ఉత్పత్తి సూచికలో చేర్చబడిన వస్తువుల బరువులో ఈ ఎనిమిది పరిశ్రమలు 40.27% పైగా ఉమ్మడి వాటాను కలిగి ఉన్నాయి.
- ఈ ఎనిమిది రంగాల బరువు ఈ క్రింది విధంగా ఉన్నది.

| క్రమసంఖ్య | పరిశ్రమ | శాతం |
|---|---|---|
| 1. | పెట్రోలియం రిఫైనరీ | 28.04 |
| 2. | విద్యుత్ ఉత్పత్తి | 19.85 |
| 3. | ఉక్కు | 17.92 |
| 4. | బొగ్గు | 10.33 |
| 5. | సహజవాయువు | 8.98 |
| 6. | ముడిచమురు | 6.88 |
| 7. | సిమెంట్ | 5.37 |
| 8. | ఎరువులు | 2.63 |

- మనదేశంలో పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఇండక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ - ఐఐపి) ను సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ గణిస్తుంది. ఇది పారిశ్రామిక ఉత్పత్తిని సమీక్ష కాలానికి (సాధారణంగా ఒక నెల) కొలుస్తుంది. ఐఐపి, ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగానికి సంబంధించి ఒక కీలకమైన ఆర్థిక సూచికగా ఉంది.

**పంచవర్ష ప్రణాళికలలో పారిశ్రామిక అభివృద్ధి :-**

**మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56):**

మొదటి ప్రణాళిక లక్ష్యం వ్యవసాయాభివృద్ధి కావున కొత్త పరిశ్రమల స్థాపన కాకుండా గతంలో ఉన్న పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిని సారించారు.

- ఈ ప్రణాళికలో పరిశ్రమలరంగం పెట్టుబడి లక్ష్యం రూ.800కోట్లు. ప్రభుత్వరంగానికి 94కోట్లు కేటాయించారు. కానీ 57కోట్లు ఖర్చు చేసారు. కొత్త ప్రాజెక్టులు, ప్రాజెక్టుల ఆధునికీకరణపై ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు కలిపి 340కోట్లు వ్యయంచేసారు.
- పారిశ్రామిక ఉత్పత్తి సాధారణ సూచీలో 39% పెరుగుదలను సాధించడం జరిగింది. వార్షిక వృద్ధి రేటు లక్ష్యం 7% కాగా సాధించినది 6% మాత్రమే.
- ఈ ప్రణాళికా కాలంలో సింద్రి, నంగల్‌లో ఎరువుల కర్మాగారం, చిత్తరంజన్‌లో రైలింజన్ కర్మాగారం, బెంగుళూరులో టెలిఫోన్ కర్మాగారం, పింప్రిలో పెన్సిలిన్ మందుల ఉత్పత్తి కర్మాగారం, హిందుస్తాన్ మెషీన్‌టూల్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, హిందుస్థాన్ యాంటిబయాటిక్స్, హిందుస్థాన్ ఇన్‌సెక్టిసైడ్స్‌లను ఏర్పాటుచేసారు.
- పత్తి, ఉన్ని మరియు జనపనార వస్త్రాలు, సిమెంట్, కాగితం, న్యూస్-ప్రింట్, పవర్‌లూమ్స్, మందులు, పెయింట్స్, చక్కెర, వనస్పతి, రసాయన మరియు ఇంజనీరింగ్ వస్తువులు మరియు రవాణా పరికరాలు కొంత పురోగతిని చూపాయి.

**రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-61)**

ఈ ప్రణాళికలో భారీ, మౌళిక పరిశ్రమల స్థాపన, విస్తరణలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా శీఘ్ర పారిశ్రామికీకరణను సాధించడం, గ్రామీణ ప్రాంతాల్లో కుటీర, చిన్నతరహా పరిశ్రమల స్థాపన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నాం.

- పరిశ్రమల రంగంపై రూ.1810కోట్లు వ్యయం చేసారు. ప్రణాళిక మొత్తం వ్యయంలో ఇది 27%గా ఉంది. పారిశ్రామిక ఉత్పత్తి వార్షిక వృద్ధి రేటు లక్ష్యం 10.5% కాగా సాధించినది 7.25%.
- ప్రభుత్వరంగ ఆధ్వర్యంలో మూడు ఉక్కు కర్మాగారాలను స్థాపించారు. పశ్చిమ జర్మనీ సహకారంతో ఒడిశాలో రూర్కెలా ఇనుము-ఉక్కు కర్మాగారం, యుఎస్‌ఎస్‌ఆర్ సహకారంతో మధ్యప్రదేశ్‌లో (ప్రస్తుతం ఛత్తీస్‌ఘర్) భిలాయి ఇనుము-ఉక్కు కర్మాగారంను, యుకె సహకారంతో పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూర్ ఇనుము-ఉక్కు కర్మాగారంను స్థాపించారు.
- నెవేలీలో లిగ్నైట్ కార్పోరేషన్, శ్రీపెరంబుదూర్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రాంచీలో ఇంజనీరింగ్ పరికరాల పరిశ్రమ, భోపాల్‌లో హెవీ ఎలక్ట్రికల్స్‌ను, ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేసారు.
- పరిశ్రమల రంగంలో వైవిద్యం సాధించడం, పారిశ్రామిక పునాది విస్తరించడం జరిగింది. చమురు అన్వేషణ, బొగ్గుగనులతవ్వకం చాలా సమర్ధవంతంగా అమలుపర్చటం జరిగింది.
- ఈ ప్రణాళికా కాలంలో అణుశక్తి పరిశ్రమ అభివృద్ధి ప్రారంభమైనది.

**మూడవ పంచవర్ష ప్రణాళిక (1961-66)**

- దీనిలో ఇనుము-ఉక్కు, ఇంధనం, యంత్రనిర్మాణం వంటి పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చారు.
- పరిశ్రమల అభివృద్ధికి, గనుల తవ్వకానికి 3000 కోట్లు ఖర్చు చేసారు. దీనిలో ప్రభుత్వరంగం వాటా 1700కోట్లు కాగా ప్రయివేటు రంగం వాటా 1300 కోట్లు.
- 1964లో యుఎస్‌ఎస్‌ఆర్ సహాయంతో జార్ఖండ్‌లో బొకారో ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేసారు.
- 1965-66 సంవత్సరంలో తప్ప మిగిలిన అన్ని సంవత్సరాల్లో ఏటా వృద్ధి 7.6% సాధించాం.
- రాంచీ మెషిన్‌టూల్స్ మరియు మరో మూడు హెచ్‌ఎంటి యూనిట్లను ఏర్పాటుచేసారు. యంత్ర నిర్మాణం, లోకోమోటివ్, రైల్వే కోచ్ తయారీ, షిప్ బిల్డింగ్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీ, రసాయనాలు మరియు ఎరువులు పరిశ్రమలు కూడా స్థిరమైన పురోగతిని సాధించాయి. దీర్ఘదర్శి ప్రణాళికకు అంకురార్పణ జరిగింది.

ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 4- మార్చి 10**

- నాటో కూటమిలో 32వ సభ్యదేశంగా స్వీడన్ అధికారికంగా చేరింది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరుగడంతో దశాబ్దాల తటస్థ వైఖరికి ముగింపు పలుకుతూ స్వీడన్ నాటోలో చేరింది. గతేడాది నాటో కూటమిలో ఫిన్లాండ్ చేరిక తర్వాత ఇప్పుడు స్వీడన్ చేరింది.
- పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టారు. షరీఫ్‌కు మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పాక్ ప్రధాని ఈ మేరకు మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత జాతీయ అసెంబ్లీలో తొలిసారి ఆయన ప్రసంగించారు. సమానత్వం ప్రాతిపదికన పొరుగు దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా షరీఫ్ స్పష్టం చేశారు.
- హౌతీ క్షిపణి దాడికి గురైన కార్గో షిప్‌కు చెందిన 21 మంది సిబ్బందిని ఇండియన్ నేవీ రక్షించింది.
- పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ మంత్రిగా సర్దార్ రమేశ్ సింగ్ అరోరా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో దేశ విభజన తర్వాత పాక్‌లో ఈ పదవిని చేపట్టిన తొలి సిక్కు నేతగా నిలిచారు.
- అమెరికా అధ్యక్ష బరిలో నుంచి భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ తప్పుకున్నారు.
- ఫ్రాన్స్ పార్లమెంట్ అబార్షన్ హక్కును రాజ్యాంగంలో చేర్చింది.
- భారత్ ఎంతో బాధ్యతాయుత దేశమని మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్ అన్నారు. 'భారత్ బాయ్‌కాట్ పిలుపు మాల్దీవుల పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం పడింది. దీనిపై నేను చాలా ఆందోళన చెందుతున్నాను. ఈ పరిస్థితి నెలకొన్నందుకు మాల్దీవుల ప్రజలను క్షమించండి. సెలవుల్లో మాల్దీవులకు రండి అని మేము భారతీయ ప్రజలను కోరుతున్నాము. మా ఆతిథ్యంలో ఎలాంటి మార్పు ఉండదు. ఇరు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొనాలి. భారత పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశాను. నేను ఆయన మద్దతు దారుడిని. అని నషీద్ తెలిపారు.
- స్వదేశంలో ఇంగ్లండ్‌ను 41తో ఓడించిన భారత జట్టు టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరింది.
- ఇంగ్లండ్ స్టార్ పేసర్ జేమ్ అండర్సన్ టెస్టు క్రికెట్ చరిత్రలో 700 వికెట్ల మైలురాయిని చేరుకున్న తొలి పేసర్‌గా రికార్డుల్లోకెక్కాడు. భారత్‌తో ఐదో టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను ఔట్ చేయడం ద్వారా అండర్సన్ ఈ ఫీట్ అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్టుల్లో మురళీధరన్(800), షేన్‌వార్న్(708) తర్వాత మూడో స్థానంలో నిలిచాడు.
- ఐదో టెస్టులో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో భారీ విజయంతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను భారత క్రికెట్ జట్టు 4-1తో కైవసం చేసుకుంది.
- అంతర్జాతీయ వాణిజ్యంలో స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారత్, ఇండోనేషియా కేంద్ర బ్యాంకుల మధ్య ఒప్పందం కుదిరింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్, బ్యాంక్ ఇండోనేషియా గవర్నర్ పెర్రీ వార్జియో ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం భారతదేశంలోని సంస్థలు, ఇండోనేషియాలోని సంస్థల మధ్య వ్యాపారం చేసేటప్పుడు భారతీయ రూపాయి, ఇండోనేషియా రూపాయి కరెన్సీని ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తుంది.
- భారత్-చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన వ్యూహాత్మక సేలా టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాల్‌ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్, వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ టన్నెల్‌ను వర్చువల్‌గా జాతికి అంకితం చేశారు. ఈ టన్నెల్ అరుణాచల్ ప్రదేశ్‌లోని చైనా సరిహద్దు ప్రాంతమైన వ్యూహాత్మక తవాంగ్ రీజియన్‌కు అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ కనెక్టివిటీ కల్పిస్తుంది. బలిపారా-చారిదౌర్-తవాంగ్ రోడ్డులో మంచు, కొండ చరియలు విరిగిపడటం వంటి సవాళ్లను అధిగమించే లక్ష్యంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ప్రపంచంలోనే అధిక ఎత్తులో నిర్మించిన అత్యంత పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా సేలా గుర్తింపు పొందింది. టన్నెల్-1 980 మీటర్ల పొడవు , టన్నెల్-2 రెండు లైన్లతో (ఒకటి ట్రాఫిక్, మరొకటి అత్యవసర సర్వీసులకు) 1,555 మీటర్ల పొడవు, ఈ రెండు టన్నెళ్ల మధ్య లింకు రోడ్డు పొడవు 1,200 మీటర్లు ఉంటుంది.






- ప్రపంచ సుందరి కిరీటాన్ని చెక్ రిపబ్లిక్ అందగత్తె క్రిస్టినా పిస్కోవా(24) దక్కించుకున్నారు. భారత్‌కు చెందిన సిని శెట్టి గ్రాండ్ ఫినాలేలో నిష్క్రమించారు. ముంబై బీకేసీలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈపోటీలు జరిగాయి.
- ఉక్రెయిన్‌పై రష్యా అణుదాడికి సిద్ధమవగా, భారత్ దాన్ని నిలువరించినట్టు సీఎన్ఎన్ వెల్లడించింది. రష్యా అణుదాడికి పాల్పకుండా ఉండేలా చూసేందుకు అమెరికా భారత్, చైనాల సహాయాన్ని కోరినట్లు సీఎన్ఎన్ వెల్లడించింది.
- చర్మపు జీవాణువులను అండాలుగా మార్చి, తద్వారా ఆరోగ్యవంతమైన పిండాలను సృష్టించే ప్రక్రియను ఒరెగావ్ హెల్త్ అండ్ సైన్స్ విశ్వవిద్యాలయం పరిశోధకులు అభివృద్ధి చేశారు.

## జాతీయం

**మార్చి 4- మార్చి 10**

- దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో మార్గాన్ని ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్‌లో భాగంగా ఈ 4.8 కిలోమీటర్ల ఎస్ప్లనడే-హౌరా మైదాన్ సెక్షన్‌ను నిర్మించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్. ఇది భూ ఉపరితలానికి 32 మీటర్ల లోతులో ఉంటుంది. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ మార్గం పొడవు 16.6 కిలోమీటర్లు, 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంటుంది.
- దేశంలో ప్రభుత్వ సారథ్యంలోని తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం సీస్పేస్ (CSpace)ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు.
- 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 10 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అంచనా వేశారు
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీకి పోటీగా దేశీయంగా అభివృద్ధి చేసిన భారత్‌జీపీటీ 'హనుమాన్' త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ లాంగ్వేజ్ మోడల్ తెలుగు, హిందీ, తమిళం సహా 11 దేశీయ భాషల్లో సేవలందిస్తుంది.
- దేశంలోనే మొదటి జెనరేటివ్ ఏఐ టీచర్‌ను కేరళలోని ఓ స్కూల్ తమ విద్యార్థుల కోసం తీసుకొచ్చింది. తిరువనంతపురం కేటీసీటీ ఉన్నత పాఠశాలలో హ్యూమనాయిడ్ ఏఐ టీచర్ 'ఐరిస్'ను ఆవిష్కరించారు. రోబోటిక్స్, జెనరేటివ్ టెక్నాలజీని ఉపయోగించి 'మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
- చంద్రయాన్-4 పేరుతో మరో మిషన్‌కు ఇస్రో సిద్ధమైంది. ఈ ప్రయోగం రెండు దశల్లో ఉంటుందని, ఇందుకోసం రెండు వాహక నౌకలను సిద్ధం చేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల జరిగిన నేషనల్ సైన్స్ సింపోజియం కార్యక్రమంలో మాట్లాడుతూ తెలిపారు. చంద్రునిపై నుంచి రాళ్ళు, మట్టి నమూనాలను తీసుకు రావటం లక్ష్యంగా పెట్టుకుంది. చంద్రయాన్ -4లో ప్రొపల్షన్, డిసెండర్, అసెండర్, ట్రాన్స్‌ఫర్, రీ ఎంట్రీ అనే ఐదు రకాల మాడ్యూల్స్ ఉంటాయి.



- వ్యూహాత్మక నౌకా స్థావరమైన ఐఎన్ జటాయును లక్షద్వీప్ దీవుల్లోని మినీకాయ్ ద్వీపంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- ఎన్నికల్లో హింసను సహించేది లేదని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు
- ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించేందుకు జూన్ 30 వరకు గడువు ఇవ్వాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సుప్రీంకోర్టును కోరింది
- ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన కింద 18 ఏళ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1000 భృతి అందచేయనున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది.
- లంచం కేసుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ ఇవ్వలేమని సుప్రీంకోర్టు తెలిపింది. ఆర్టికల్ 105, 194ను సాకుగా చూపి వాళ్లు విచారణ నుంచి తప్పించుకోవడం కుదరదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. పార్లమెంట్‌లో సభ్యులు ఏదైనా మాట్లాడినా లేక ఓటు వేసినా అలాంటి కేసుల్లో ఆర్టికల్ 105(2)ప్రకారం ఎంపీలకు పూర్తి రక్షణ ఉంటుంది. ఆ ఆర్టికల్ ప్రకారం వారిని విచారించడం కుదరదు.
- సమాజ సేవకురాలు, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభ ఎంపీగా రాష్ట్రపతి ముర్ము శుక్రవారం నామినేట్ చేశారు. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి
- కర్ణాటక ప్రభుత్వం విద్యుత్తు బైక్ ట్యాక్సీ సేవలపై మార్చి 6 నుంచి నిషేధం విధించింది.
- కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి వెంటనే దాన్ని ఆమోదించారు. ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ పదవీకాలం 2027 వరకు ఉన్నది.
- సముద్రంపై సైనిక గస్తీలో అత్యంత కీలకమైన మానవ రహిత వాహనం 'హీవ్' (అధిక సామర్థ్య స్వయం ప్రతిపత్తి జలాంతర్గ వాహనం) పరీక్షలు విజయవంతమయ్యాయని డీఆర్‌డీవో వెల్లడించింది. కొచ్చిలోని కొచిన్ షిప్‌యార్డ్ వద్ద నిర్వహించిన మొదటి 'ఉపరితల రన్'లో 'హీవ్' అన్ని రకాల లక్ష్యాల్ని పూర్తి చేసిందని డీఆర్‌డీవో తెలిపింది.
- మిజోరాం అసెంబ్లీకి తొలిసారిగా ఓ మహిళ స్పీకర్‌గా ఎంపికయ్యారు. జోరమ్ పీపుల్స్ మూవ్‌మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహసాంగిని మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్‌గా ఎంపికయ్యారు.
- ద్వారకా ఎక్స్ ప్రెస్ 8 లైన్ల రహదారిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది దేశంలోనే తొలి ఎలివేటెడ్ రోడ్. 8 లైన్ల రహదారితో దేశ రాజధాని ఢిల్లీ-గురుగ్రామ్ వద్ద రద్దీ తగ్గనుంది
- ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 11 నుంచి 16వరకు ఆరు రోజుల పాటు ప్రపంచంలో అతిపెద్ద సాహిత్యోత్సవం నిర్వహిస్తున్నారు.

## రాష్ట్రీయం

- కాకతీయుల కాలం నాటి వేయిస్తంభాల దేవాలయ కల్యాణ మండపాన్ని పునః ప్రారంభించేందుకు కేంద్ర పురావస్తుశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.
- రాష్ట్ర వ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ ప్రారంభించారు.



- అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని, వాల్తేరు డివిజన్ రైలు నెం.08504 విశాఖపట్నం-భవానిపట్నం ప్యాసింజర్‌ను పూర్తిగా మహిళా సిబ్బందితో నడిపింది. ఈ మహిళా బృందానికి విశాఖపట్నం స్టేషన్ మేనేజర్ ఎ. అరుణశ్రీ నాయకత్వం వహించారు. లోకో పైలట్‌గా ఝాన్సీరాణి విధులు నిర్వర్తించగా కో-పైలట్‌గా సాధన కుమారి బాధ్యతలు నిర్వర్తించారు. రైలు మేనేజర్‌గా కె శ్రీరమ్య వ్యవహరించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు నిర్ణయించాయి.
- భారత సంతతి అమెరికన్ అనిల్ బోయినపల్లికి 2024 స్టేట్ స్మాల్ బిజినెస్ పర్సన్ అవార్డు లభించింది.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి బృందం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఐక్యరాజ్య సమితి నాయకులు అరకు కాఫీని, భారత నారీ శక్తిని ప్రశంసించారు.

## ఆస్కార్ విజేతలు

- సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక అమెరికాలోని లాస్ ఏంజిల్స్ డాల్బీ థియేటర్ వేదికగా (96వ అకాడమీ అవార్డుల కార్యక్రమం) జరిగింది.

**అవార్డుల వివరాలు**

- ఉత్తమ నటుడు: కిలియన్ మర్ఫీ (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ చిత్రం: (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ దర్శకుడు : క్రిస్టోఫర్ నోలన్ (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ సహాయ నటుడు: రాబర్ట్ డౌనీ జూనియర్ (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ సహాయ నటి: డేవైన్ జో రాండాల్ఫ్ (ది హోల్డోవర్స్)
- ఉత్తమ సినిమాటోగ్రఫీ: ఓపెన్‌హైమర్
- ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్: 20 డేస్ ఇన్ మరియోపోల్
- ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్: హోలి వెడ్డింగ్‌టన్
- బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్: జేమ్స్ ప్రైస్, షోనా హెత్
- ఉత్తమ ఇంటర్నేషనల్ ఫిల్మ్: ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్
- ఉత్తమ ఎడిటింగ్: జెన్నిఫర్ లేమ్ (ఓపెన్‌హైమర్)
- ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్: గాడ్జిల్లా మైనస్ వన్
- ఉత్తమ డాక్యుమెంటరీ : ది లాస్ట్ రిపేర్ షాప్
- ఉత్తమ ఒరిజినల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: ఓపెన్‌హైమర్
- ఉత్తమ సౌండ్ : ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్
- ఉత్తమ ఒరిజినల్ సాంగ్: వాట్ వాస్ ఐ మేడ్ ఫర్ ( బార్బీ)
- లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్: ది వండర్‌ఫుల్ స్టోరీ ఆఫ్ హెన్రీ సుగర్
- బెస్ట్ హెయిర్ స్టయిల్ అండ్ మేకప్: నడియా స్టేసీ, మార్క్ కౌలియర్ (పూర్ థింగ్స్)
- బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే: కార్డ్ జెఫర్‌సన్
- బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే: జస్టిన్ ట్రైట్, అర్థర్ హరారీ (అనాటమీ ఆఫ్ ఎ ఫాల్)
- బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్: ది బాయ్ అండ్ ది హిరాన్